నమస్తే తెలంగాణ
వరంగల్
అర్బన్
వాతావరణం
గరిష్ఠం 29.5⁰ కనిష్ఠం 12⁰
ఆదివారం 07, జనవరి 2018 ntnews.com ntwarangal.com పేజీలు : 20

విశ్వవ్యాప్త మేడారం..!

- జాతీయ పండుగగా గుర్తించాలని డిమాండ్
- కేంద్ర మంత్రులను కలిసిన రాష్ట్ర బృందం
- గూడెం నుంచి పార్లమెంట్‌కు చేరిన నినాదం
- రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు
- జాతరలో ఆదివాసులదే సర్వాధికారం
- 705 తెగల ఆత్మగౌరవ ప్రతీక కానున్న సమ్మక్క-సారలమ్మ



మధ్య పేజీల్లో



- 24 గంటల కరంటు ఇచ్చి సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారు
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ముఖ్యమంత్రికి ఏకగ్రీవ ధన్యవాదాలు
- అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి
- అర్హులకే సంక్షేమ, అభివృద్ధి పథకాలు చెందాలి
- గొర్రెలను రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

ఉచిత విద్యుత్ భేష్

ఈనెల 1 నుంచి రైతుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించిన సీఎం కేసీఆర్‌కు వరంగల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ధన్యవాదాలు చెబుతూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 23 వేల పంపుసెట్లకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించి సీఎం కేసీఆర్ దేశంలోనే చరిత్ర సృష్టించారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనం విద్యుత్ రంగమేనని, ఇది ఆయన పాలనకు గీటురాయని కొనియాడారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. రూ. 16 వేల కోట్ల రుణ మాఫీతోపాటు ఈ ఏడాది నుంచి ఎకరానికి రూ.8 వేలు ఇవ్వడానికి నిర్ణయించారని అన్నారు. తనకు వ్యవసాయం లేకున్నా కూలి పని చేసిన అనుభవం ఉందన్నారు. గొర్రెలను రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండల, జిల్లా పరిషత్ కోటా ద్వారా చేపట్టనున్న రూ.18 కోట్ల సీసీ రోడ్డు పనులకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన రోడ్లను ఆర్అండ్ బీ శాఖలో విలీనం చేస్తూ తీర్మానించారు. – సుబేదారి/రెడ్డికాలనీ



- వివరాలు మధ్య పేజీలో

అపర భగీరథుడు సీఎం కేసీఆర్

- మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి ట్రయల్ రన్‌కు సిద్ధం కండి
- రెండు నెలల్లోనే నీటి సరఫరా జరగాలి
- వర్క్ ఏజెన్సీలపై వేముల, తుమ్మల, స్మితా సబర్వాల్ ఆగ్రహం
- ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో సమీక్ష



18

'సీఎం కేసీఆర్ అపర భగీరథుడు.. ఇంటింటికీ శుద్ధిచేసిన తాగునీరు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని సవాల్ విసిరిన ఏకైక ముఖ్యమంత్రి' అని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం అబ్బాయిపాలెం సమీపంలోని ఎదెల్లగుట్ట వద్ద మిషన్ భగీరథలో భాగంగా జరుగుతున్న పాలేరు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను శనివారం వారు పరిశీలించారు. అక్కడే ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. సంక్రాంతిలోగా పనులు పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధం కావాలని ఆదేశించారు.

–మరిపెడ/నమస్తే తెలంగాణ

కేఎంసీ ఆవరణలో మెంటల్ హాస్పిటల్

- హైదరాబాద్ ఎర్రగడ్డ తర్వాత ఓరుగల్లుకు మంజూరు
- మానసిక రోగుల దవాఖాన ఏర్పాట్లపై కసరత్తు
- రూ.30 కోట్లతో భవనం, పరికరాల ఏర్పాటు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం
- 10న కేంద్ర ప్రతినిధుల బృందం రాక

13

సబ్ అర్బన్
ntnews.com ntwarangal.com



రాజేశ్వర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ చైర్మన్ మహేందర్‌రెడ్డి

ఎమ్మెల్సీ పల్లాకు వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానం

భీమదేవరపల్లి: కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆలయ చైర్మన్ మార్పాటి మహేందర్‌రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 10న స్వామివారి కళ్యాణానికి హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు. ఆయన వెంట ఆలయ డైరెక్టర్లు బైరి శ్రీనివాస్, వేలేరు సర్పంచ్ మల్లికార్జున్ ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సీఎం కేసీఆర్ చొరవతోనే మండలానికో గోదాము

ఒక్కో గోదాముకు రూ.3 కోట్ల నిధులు కేటాయింపు

ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రజనీకుమార్

హసన్‌పర్తి, జనవరి 6: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బండి రజనీకుమార్ అన్నారు. మండలంలోని మునిపల్లిలో రూ.3 కోట్ల నాబార్డు నిధులతో పూర్తి దశకు చేరుకున్న గోదామును సందర్శించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవతో ప్రతి మండలంలో 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును నిర్మిస్తున్నట్లు తెలిపారు. గోదాం నిర్మాణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయని వాటిని త్వరలోనే ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఆయన వెంట రైతు సమన్వయ కమిటీ మండల కో-ఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



గోదామును పరిశీలించిన చైర్మన్ రజనీకుమార్

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలే

డీఆర్‌డీఏ పీడీ రాము

కమలాపూర్ : విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ రాము హెచ్చరించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం పదో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. ఈ సందర్భంగా పీడీ రాము మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫీల్డ్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డుల నమోదులో అవకతవకలపై అసహనం వ్యక్తం చేశారు. కూలీలకు జాబ్ కార్డులను ఎప్పటికప్పుడు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ నవీన్‌కుమార్, క్వాలిటీ కంట్రోలర్ సుధాకర్, డీవీవో శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ వేణు, ఎస్సార్పీ వెంకటేశ్, ఎంపీడీవో పద్మావతి, ఏపీవో రమేశ్, ఈసీ యాదగిరి పాల్గొన్నారు.



ప్రజావేదికలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రాము

క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవాలి

తెలంగాణ ప్రీ లెక్చర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌గౌడ్

మడికొండ : క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవాలని తెలంగాణ ప్రీ లెక్చర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మడికొండ ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు హైదరాబాద్‌లోని ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులకు నగదు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర నాయకులు జీపీ సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు ఎన్ శ్రీహరి, ట్రస్ట్ ప్రతినిధి జయరాజ్, కరిమల్ల శ్రీనివాస్, వెంకటపతి, ఖలీల్, రోజ్‌వీన్, జవహర్, చంద్రశేఖర్, విజయభాస్కర్, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

ఆత్మరక్షణ కోసమే మార్షల్ ఆర్ట్స్

హసన్‌పర్తి : బాలికలు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందాలని రైతు సమన్వయ కమిటీ మండల కో-ఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మడిపల్లి జెడ్పీఎస్‌ఎస్‌లో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్‌లో భాగంగా కరాటే శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. బాలికలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్య, ఎంపీటీసీ అనిత, హెచ్‌ఎం రాజిరెడ్డి, కరాటే మాస్టర్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, ఎస్‌ఎంసీ చైర్మన్ మహేందర్, పాపయ్య పాల్గొన్నారు.

'పోలీసు అధికారి నుంచి మాకు ప్రాణ భయం'

ధర్మసాగర్ : మండలంలోని మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన ఓ పోలీసు అధికారి నుంచి మా కుటుంబానికి ప్రాణభయం ఉందని అదే గ్రామానికి చెందిన బాధితురాలు బిల్ల కోమలమ్మ శనివారం ఆరోపించింది. ఆమె వివరాల ప్రకారం.. గ్రామంలో సర్వే నంబర్ 259, 260లో మా కుటుంబానికి 4.35 ఎకరాల భూమి ఉందని, అందులో నుంచి భీంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అతడి కుమారుడు భీంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రెండు గుంటల భూమిని కబ్జా చేసి మాపైనే కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అనిల్



మడికొండ : మడికొండకు చెందిన ఈదురు అనిల్ స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఈస్ట్‌జోన్ అధ్యక్షుడు పుల్లా కిషన్, రాష్ట్ర అధ్యక్షుడు కన్నం మధు నియామక పత్రాన్ని అందజేశారు.

జాయింట్ సెక్రటరీగా సునీల్



ఐనవోలు : స్వేరోస్ జిల్లా జాయింట్ సెక్రటరీగా మండలంలోని గర్మిళ్లపెల్లి గ్రామానికి చెందిన కలకోటి సునీల్‌ను నియమించినట్లు ఆ సంఘం ఈస్ట్ జోన్ అధ్యక్షుడు పుల్లా కిషన్, రాష్ట్ర అధ్యక్షుడు కన్నం మధు శుక్రవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, తమ నియామకానికి సహకరించిన గురుకులాల కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, పుల్లా కిషన్, కన్నం మధుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

నలుగురు రౌడీ షీటర్ల బైండోవర్

హసన్‌పర్తి : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన నలుగురు రౌడీషీటర్లను తహసీల్దార్ ఉమారాణి ఎదుట బైండోవర్ చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఇన్‌స్పెక్టర్ పులాల కిషన్ తెలిపారు. డివిజన్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ముందస్తు బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. బైండోవర్ చేసిన వారిలో నాగారం గ్రామానికి చెందిన గౌరు భగవాన్‌రెడ్డి, రావుల కరుణాకర్, బొద్దుకూరి సమ్మయ్య, దామెర యాదగిరి ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ పులాల కిషన్ తెలిపారు.

మల్లన్న జాతరలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి



ఈవోకు జూట్ బ్యాగ్‌లను అందజేస్తున్న సతీశ్‌కుమార్

ఐనవోలు : లక్షలాది మంది భక్తులు తరలివచ్చే ఐనవోలు మల్లికార్జునస్వామి జాతరలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ అడ్డగూడి సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో మల్లికార్జునస్వామి ఆలయ ఇన్‌చార్జి ఈవో సదానందంను కలిసి జాతరలో లడ్డూ ప్రసాదాలకు, కొబ్బరి కాయల కోసం ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించకుండా జూట్ బ్యాగ్‌ను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ఆయనను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజు, రఘు, వాసవీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో గోశాల ప్రారంభం

ఎల్కతుర్తి: మండల కేంద్రంలో శనివారం మల్లన్న గోశాల సేవా కేంద్రాన్ని తెలంగాణ గోశాల అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ గోవును పూజించాలని, గోవధను ప్రోత్సహించవద్దని సూచించారు. గోవుల పరిరక్షణ కోసం గ్రామంలో ఏడుగురితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా ముద్దబోయిన గణేశ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్లె మాధవి, ఎంపీటీసీ మునిగడప లావణ్య, నాయకులు మునిగడప శేషగిరి, గొల్లె మహేందర్, అనిల్‌కుమార్, గణేశ్, నందిని తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధిలో శిక్షణ

ధర్మసాగర్ : నిరుద్యోగ యువతకు ఉపాధిలో శిక్షణ ఇవ్వనున్నట్లు డీడీయూ-జీకేవై ప్రాజెక్టు మేనేజర్ రవీందర్ తెలిపారు. కేంద్రప్రభుత్వ దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌషల్ యోజన పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సుమతి కార్పొరేట్ సర్వీసెస్, ఈజీఎంఎం సంయుక్త ఆధ్వర్యంలో 18 నుంచి 30 ఏళ్ల వయస్సు కలిగి, కనీసం 10వ తరగతి, ఆపైన చదువుకున్న ఎస్సీ, ఎస్టీ మైనార్టీ యువతీ, యువకులకు ఆఫీస్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సీడ్ ప్రాసెస్‌లో నాలుగు నెలల పాటు శిక్షణ ఇప్పించి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు 9849677453, 8074684582 నంబర్ సంప్రదించాలని పేర్కొన్నారు.

గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు

అణుశక్తి కంటే యువశక్తి గొప్పది

కేయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జ్యోతి

ఐనవోలు : అణుశక్తి కంటే యువశక్తి గొప్పదని కేయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జ్యోతి అన్నారు. మండలంలోని వనమాలకనపర్తి గ్రామంలో ప్రభుత్వం వృత్తి విద్యా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల శిబిరం శనివారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై కేయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎస్ జ్యోతి అవగాహన కల్పించారు. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్‌కుమార్, సమ్మయ్య, వార్డు మెంబర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ జ్యోతి



పెద్దపెండ్యాలలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న వలంటీర్లు

పెద్దపెండ్యాలలో..

ధర్మసాగర్: మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో జేఎంజే కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం శనివారం నాలుగో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎస్సీ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. కేయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జ్యోతి వలంటీర్లు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇన్నమ్మ, సిస్టర్ శౌరీలు, ప్రోగ్రాం అధికారి సుశీల, షాహీన్, వలంటీర్లు పాల్గొన్నారు.

నిట్ విద్యార్థుల శ్రమదానం

కమలాపూర్ : మండలంలోని మర్రిపెల్లిగూడెం గ్రామంలో వరంగల్ నిట్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం రామకృష్ణ, నిట్ విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలలో మొక్కలు నాటుతున్న నిట్ విద్యార్థులు



విశ్వనాథరావు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న స్పీకర్ మధుసూదనాచారి



కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ఎమ్మెల్యే సతీష్‌బాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

విశ్వనాథరావు

అజాత శత్రువు

- **ఆయన మృతి వైద్యరంగానికి తీరనిలోటు**
- **స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు**

అర్బన్ కలెక్టరేట్/కాజీపేట జనవరి 06: డాక్టర్ వొడితెల విశ్వనాథరావు అజాత శత్రువుని, పేదల ఆత్మబంధువని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు కొనియాడారు. డాక్టర్ విశ్వనాథరావు అమెరికాలో ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులైన రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌లను హంటర్‌రోడ్డులోని వారి ఇంటిలో కలిసి పరామర్శించారు. డాక్టర్ విశ్వనాథరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వనాథరావుకు ఎవరితో వివాదం లేదని, ఆయన అనుక్షణం రోగులు, ప్రజల శ్రేయస్సు కోసం పరితపించారని గుర్తుచేశారు. కాజీపేట, ధర్మసాగర్ పరిసరగ్రామాల ప్రజలకు ఎలాంటి ప్రతిఫలమూ ఆశించకుండా వైద్య సేవలందించారని కొనియాడారు. లయన్స్ క్లబ్, ఐఎంఏ, రెడ్‌క్రాస్ తదితర సంస్థల్లో చురుకుగా పనిచేశారని, వైద్య వృత్తికి గౌరం తెచ్చారని గుర్తుచేశారు. ఆయన మృతి వరంగల్ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటన్నారు. విశ్వనాథరావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. వీరితో పాటు ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సుధాకర్‌రావు, గుజ్జుల రామకృష్ణారెడ్డి, ఎర్రబెల్లి రాజ్‌కుమార్, ముల్కనూర్ సర్పంచ్ వంగ రవీందర్, పెద్దపెల్లి న్యాయవాది సీ సత్యనారాయణరెడ్డి, డాక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రొఫెసర్ హరిశంకర్, కరీంనగర్ కిమ్స్ కాలేజీ డైరెక్టర్ రవీందర్‌రావు, దేవేందర్‌రావు, డాక్టర్ నీలకంఠం, వీహెచ్‌పీ ప్రతినిధులు రాఘవులు, కట్టా రాములు, గడ్డం మోహన్, ములుగు పూర్ణచందర్ తదితరులు విశ్వనాథరావు కుటుంబాన్ని పరామర్శించారు.



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఉప ఎన్నికకు ఈవీఎంలు సిద్ధం

వరంగల్, నమస్తేతెలంగాణ : 44వ డివిజన్ ఉప ఎన్నికకు ఈవీఎంలను సిద్ధం చేశారు. వాటి వినియోగంపై పోలింగ్ సిబ్బందికి రెండో దఫా అవగాహన కల్పించారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఈవీఎంల పనితీరును ఈసీఐఎల్ సిబ్బంది వివరించారు. పోలింగ్‌కు 30 నిముషాల ముందే ఏజెంట్లు పోలింగ్‌స్టేషన్లకు హాజరుకావాలని, కంపార్ట్‌మెంట్‌లకు ప్రవేశించకూడదని, ఏజెంట్లకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కోరారు. సందేహాలను నివృత్తి చేశారు. ఇండోర్ స్టేడియంలోని స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలను భద్రపరిచారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ పేపర్లను ఈవీఎంలలో పొందుపరిచి, పరిశీలించారు. వాటికి సీల్ చేశారు. రిటర్నింగ్ అధికారి కరుణాకర్, అసిస్టెంట్ పారిజాతం, శ్రీవాణి, ఈఈ లింగమూర్తి, సూపరిటెండెంట్ ప్రసన్నరాణి, ఈసీఐఎల్ ఇంజినీర్లు భరత్‌రెడ్డి, బీజేపీ నాయకురాలు పద్మ, రావు అమరేందర్‌రెడ్డి, నిషాంత్, టీఆర్ఎస్ నాయకులు గంటు శ్రీనివాస్, పిన్నోజు సతీష్, ఎన్నికల సిబ్బంది సంధ్య, అశోక్, వినయ్, సుధాకర్, విష్ణుమూర్తి, నాగరాజు, స్వర్ణలత, రాధిక, సాజిదాబేగం, రమాదేవి పాల్గొన్నారు.

వరంగల్ బస్టాండ్‌లో భారీ చోరీ!

- **కారులో నుంచి మూడున్నర తులాల నెక్లెస్, వజ్రపు ఉంగరం, రూ. లక్ష నగదు అపహరణ**

వరంగల్ చౌరస్తా, జనవరి 06: 'మేడం..! అక్కడ పదిరూపాయల నోట్లు పడిపోయాయి. మీయేనా..?' అంటూ ఓ కాంట్రాక్టర్ భార్యను ఓ దొంగ పక్కదారి పట్టించాడు. కారులో కూర్చున్న ఆమె కారు దిగి డబ్బులు తీసుకునే లోపు కారులో ఉన్న బంగారు నగలు, నగదున్న బ్యాగ్‌ను ఆ దొంగ ఎత్తుకెళ్లాడు. వరంగల్ బస్టాండ్‌లో శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ భారీ చోరీ ఘటన కలకలం రేపింది. గొర్రెకుంట అపర్ణ కాలనీ చెందిన ముషిక రవీందర్ కాంట్రాక్టర్. ఖమ్మంలో కాంట్రాక్టు పనులు చేస్తుంటాడు. అక్కడ పని చేస్తున్న కార్మికులకు నిత్యావసర వస్తువులు బస్సు ద్వారా పంపిస్తుంటాడు. ఇదే క్రమంలో శనివారం తన కారులో భార్య రాధతో కలిసి బ్యాంకుకు వెళ్లాడు. బ్యాంక్‌లో డిపాజిట్ చేసిన మూడున్నర తులాల నెక్లెస్, వజ్రపు ఉంగరం, సుమారు లక్ష రూపాయల నగదును ఓ బ్యాగ్‌లో వేసుకుని అదే కారులో వరంగల్ బస్టాండ్‌కు చేరుకున్నాడు. ఖాళీ ప్రదేశంలో కారును పార్క్ చేసి, అందులో ఆయన భార్య రాధను ఉంచి బస్టాండ్ లోపలికి వెళ్లాడు. బస్సులో సామగ్రిని హమాలీలతో బస్సుపైకి ఎక్కించే పనిలో ఉన్నాడు. ఇంతలో కారు వద్దకు చేరుకున్న గుర్తు తెలియని వ్యక్తి పది రూపాయల నోట్లను కారు ముందు విసిరేశాడు. కారులో కూర్చున్న రవీందర్ భార్య రాధ దగ్గరికి వెళ్లి 'మేడం.. కారు ముందు మీ డబ్బులు పడిపోయాయి' అని చెప్పాడు. రాధ కంగారుగా కారు దిగి పది రూపాయల నోట్లను తీసే పనిలో ఉండగా, ఆలోపే ఆ అగాంతకుడు కారులోని బ్యాగు తీసుకొని పారిపోయాడు. రాధ కారులోకి ఎక్కి బ్యాగ్‌ను చూసేసరికి కనిపించకపోవడంతో కేకలు పెట్టింది. రవీందర్ వచ్చి విషయం తెలుసుకున్నాడు. 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఇంతేజార్‌గంజ్ సీఐ రవికుమార్ అక్కడికి చేరుకొని ఆధారాలు సేకరించారు. ఘటన జరిగిన తీరును తెలుసుకున్నారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పట్టుకుంటామని చెప్పారు. కాగా వరంగల్ బస్టాండ్ ప్రాంతంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని ప్రయాణికులు చెప్పారు. విషయమై పోలీసులకు వివరించినా భద్రతా చర్యలు తీసుకోవడం లేదని, పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని కోరారు.



వివరాలు తెలుసుకుంటున్న సీఐ రవికుమార్

క్యాన్సర్ రోగులకు ఊరట..!

- ఎంజీఎంలో కీమోథెరపీ రేడియేషన్..
- కోట్ల విలువచేసే కోబాల్ట్ యంత్రం
- అందుబాటులో క్యాన్సర్ నిపుణులు
- రోగులకు మెరుగైన చికిత్స
- సర్కార్ కృషితో తప్పిన ఆర్థిక సమస్యలు




క్యాన్సర్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులు, కోబాల్ట్ యంత్రం

ఎంజీఎం: క్యాన్సర్.. ఈ పేరు వినగానే ఎంతటి వారికైనా ఒంట్లో వణుకుపుడుతుంది.. ప్రాణాంతకమైన ఈ వ్యాధి శరీరంలో ఏ అవయవానికైనా వచ్చే అవకాశముంటుంది.. రోగ నిర్ధారణ వైద్య పరీక్షల్లో క్యాన్సర్ అని తేలిందంటే జీవితంపై ఆశ వదులు కోవాల్సిందే అనే అభిప్రాయం అందరిలో ఉంది. కానీ సకాలంలో గుర్తించి మెరుగైన వైద్యం అందించినట్లయితే రోగాన్ని నయం చేయకున్నా దాని ప్రభావాన్ని తగ్గించే విలువైన చికిత్స ఇక్కడ ఉచితంగా రోగులకు అందుతోంది.. ప్రధానంగా ఎంజీఎం దవాఖానలో కీమోథెరపీ రేడియేషన్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల విలువచేసే కోబాల్ట్ యంత్రాన్ని తెప్పించింది. దీంతో రోగులకు సకాలంలో రేడియేషన్ ఇస్తూ విలువైన మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నారు. రోగులకు వైద్య సేవలందించేందుకు సిబ్బందితోపాటుగా వారి ఆరోగ్యస్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే వైద్య నిపుణులు కూడా అందుబాటులో ఉండటంతో రోగులలో మానసిక భరోసా కలుగుతోంది.

స్పందించిన తెలంగాణ సర్కార్

ఉత్తర తెలంగాణలోనే అతి పెద్దదైన ఎంజీఎం దవాఖానలోని క్యాన్సర్ విభాగంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందుతున్నాయి. సుమారు రెండేళ్లపాటు రేడియేషన్‌కు సంబంధించిన కోబాల్ట్ యంత్రం ఇచ్చిన గడువు ముగిసిపోయింది. క్రమంగా 'ధార్మిక శక్తి కిరణాల ప్రసారం' కోల్పోవడంతో అప్పటి వైద్య నిపుణులు రోగులకు ఇవ్వాల్సిన రేడియేషన్ కోసం హైదరాబాద్‌కు పంపిస్తుడటంతో రోగులు ఆర్థికపరమైన ఇబ్బందులెదుర్కొన్నారు.. ఈనేపథ్యంలో తెలంగాణ సర్కార్ స్పందించి వెంటనే ఎంజీఎం దవాఖానలోని క్యాన్సర్ విభాగానికి సుమారు రూ.2 కోట్ల విలువ చేసే కోబాల్ట్ సిస్టంను ముంబై నుంచి తెప్పించింది. అప్పటి వరకు రేడియేషన్ కోసం పరుగులు పెట్టిన రోగులకు ఒకింత ఊరట లభించింది. రేడియేషన్ వైద్య పరీక్షల కోసం ఆర్థికపరమైన సమస్యలెదుర్కొన్న రోగులు ఇప్పుడు నేరుగా దవాఖానలో ఉచితంగా రేడియేషన్ పరీక్షలుయ చేయించుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా నుంచేగాకుండా కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర తదితర దూర ప్రాంతాల నుంచి కూడా క్యాన్సర్ రోగులు వస్తున్నారు. వీరికి ఎంజీఎం దవాఖానలో మెరుగైన వైద్యం అందుతోంది.

అత్యంత విలువైన వైద్య పరీక్ష

ప్రధానంగా కీమోథెరపీ రేడియేషన్ అత్యంత విలువైన వైద్య పరీక్ష.. ఈ పరీక్షలు చేసిన మరుక్షణమే రోగి పూర్తిగా శక్తిని కోల్పోయి లేవలేని స్థితికి చేరుకుంటారు. అటువంటి పరీక్షలు చేసుకునే వారు తిరిగి కోలుకునే వరకు డాక్టర్ పర్యవేక్షణలో ఉండటం కోసం ప్రత్యేకించి పడకలు కూడా ఏర్పాటు చేశారు. ప్రతిరోజు సుమారు 50 మందికి క్యాన్సర్ విభాగంలో చికిత్స అందిస్తున్నారు. వారిలో 30 మంది రోగ లక్షణాలతో వచ్చే వారికి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, సుమారు 15 మందికి రేడియేషన్, అదే విధంగా మరో ఆరుగురు కీమోథెరపీ రేడియేషన్ పొందుతున్నారని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. రేడియేషన్ నుంచి కీమోథెరపీ చేయించుకునే వారికి ఎంజీఎం దవాఖానలో నాణ్యమైన మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కంటే రోగుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోందని వచ్చిన రోగులకు తమ విభాగంలో వైద్యసేవలు సకాలంలో అందుతున్నాయని సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు.

మరిన్ని యూనిట్లు పెరిగితే నయం..!

ఎంజీఎం దవాఖానలో క్యాన్సర్ కారక లక్షణాలతో వచ్చే రోగులకు మా వంతుగా వైద్య సేవలందిస్తున్నాం. అధికారులు కూడా తమతో సహకరిస్తున్నారు. అయితే దవాఖానలో ప్రస్తుతం రేడియేషన్ యూనిట్ మాత్రమే ఉంది. రోగులకు అన్ని విధాలా సేవలందడం కోసం ఆంకాలజీ సర్జికల్, మెడికల్ విభాగాలకు చెందిన యూనిట్లు ఏర్పాటు చేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది. ఎటువంటి క్యాన్సర్ రోగికైనా రోగ నిర్ధారణను బట్టి సకాలంలో మెరుగైన చికిత్స అందించవచ్చు. ప్రస్తుతం ఈ అంశం ప్రతిపాదనలో ఉంది. అధికారులు కూడా ఆ దిశగా కృషి చేస్తున్నారు. రేడియేషన్ ఇవ్వడానికి వినియోగిస్తున్న కోబాల్ట్ స్థానంలో లినాక్ అనే మిషన్‌కూడా ఏర్పాటు చేస్తే కావల్సిన రేడియేషన్‌ను రోగులకు ఇట్టే ఇవ్వొచ్చు. ప్రభుత్వం త్వరగా స్పందించి కొత్త యూనిట్ల ఏర్పాటును అమలు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాం..

డాక్టర్ శ్రీనివాస్, రేడియేషన్ ఆంకాలజిస్టు

దసరా ఉత్సవాలకు స్థల సేకరణ చేపడతాం: ఎమ్మెల్సీ

కరీమాబాద్, జనవరి 06: ఉర్సు రంగలీలా మైదానంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అవసరమైన అదనపు స్థల సేకరణ స్వామిని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. శనివారం ఉర్సుగుట్ట రంగలీలా మైదానం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉర్సు మైదానంలో జరిగే బతుకమ్మ, దసరా వేడుకలకు సహకరించి స్థల వివాదం పరిష్కరించాలని కోరారు. ఈమేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్, నాగపురి వెంకటస్వామి, బండి కుమారస్వామి, మండ వెంకన్నగౌడ్, నాగపురి సంజయ్‌బాబు, రాసమల్ల కుమారస్వామి, మేడిది మధుసూదన్, వలిదె శివమూర్తి, శ్యాం, కోటేశ్వర్, రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, సంజీవ్, వాసు, సందీప్, అజయ్ పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో అధికారుల తనిఖీలు

వరంగల్ చౌరస్తా, జనవరి 06: వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఇంజినీరింగ్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. డివిజనల్ సీనియర్ మెకానికల్ ఇంజినీర్ గుప్త శానిటేషన్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్లాట్‌ఫాంపై ఏర్పడిన పగుళ్లను పరిశీలించి సరిచేయాలని అధికారులకు సూచించారు. ఈతనిఖీల్లో స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు, హెల్త్ ఆఫీసర్ బీ ఆర్ మీనా, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత నగరానికి సహకరించాలి

వరంగల్, నమస్తేతెలంగాణ: చారిత్రక వరంగల్‌ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని బల్దియా ఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి అన్నారు. శనివారం నగరంలోని తిరుమల జంక్షన్, పిన్నవారివీధి ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న దుకాణాలకు జరిమానాలు విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తనిఖీల్లో శానిటరీ సూపర్‌వైజర్ సుధాకర్, ఇన్‌స్పెక్టర్లు ఉపేందర్, భీమయ్య, అనిల్, రవీందర్, శ్రీను, శ్యామ్, జవాన్లు పాల్గొన్నారు.



బాలాజీ స్వీట్ హౌజ్‌లో తనిఖీలు చేస్తున్న ఎంహెచ్‌వో

ఎమ్మెల్సీని కలిసిన ఏఎంసీ డైరెక్టర్

మిల్స్‌కాలనీ, జనవరి 06: ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ సంగరబోయిన చందర్ 4వ డివిజన్ టీఆర్‌ఎస్ శ్రేణులతో శనివారం ఎమ్మెల్సీ కొండా మురళిని ఆయన నివాసంలో కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిల్ల రవి, అర్సం రాంబాబు తదితరులున్నారు.

గుమస్తా విజయ్‌కుమార్‌కు నివాళి

కాశీబుగ్గ: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అడ్తి దుకాణంలో పనిచేసే గుమస్తా జెండా విజయ్‌కుమార్(40) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా శనివారం మార్కెట్‌లో మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, మార్కెట్ కమిటీ అధికారులు, వివిధ వ్యాపార సెక్షన్ల అధ్యక్ష, కార్యదర్శులు, అడ్తి, ఖరీదువ్యాపారులు, కార్మికులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ అర్బన్ యూనిట్ అధ్యక్షుడిగా లక్ష్మీప్రసాద్



ఎంజీఎం: టీఎన్జీవోస్ అర్బన్ జిల్లా వరంగల్ యూనిట్ అధ్యక్షుడి గా శీలం లక్ష్మీప్రసాద్ ఎన్నికైనట్లు టీజీవోస్ అధ్యక్షుడు జగన్మోహన్ రా వు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు కోల రాజేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించా రు. శనివారం నిర్వహించిన టీఎన్జీవోస్ అత్యవసర సమావేశంలో ఈమేరకు నూతన కమిటీలను ఎన్ను కున్నట్లు తెలిపారు. ఎంజీఎం ద వాఖానలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లక్ష్మీప్రసాద్ టీఎన్జీవోస్ సభ్యుడిగా అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేశారు. కాగా తన నియామకానికి సహకరించిన జగన్మోహన్‌రావు, రాజేశ్‌కుమార్‌గౌడ్‌తోపాటుగా టీఎన్జీవోస్, టీజీవోస్ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



విజేత జట్టుతో నిర్వాహకులు

ముగిసిన వాలీబాల్ పోటీలు

వరంగల్‌స్పోర్ట్స్ జనవరి 06: అమెరికా ప్రోగ్రెసివ్ అసోసియేషన్ (ఆప్త) ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా శనివారం హన్మకొండ జేఎన్‌ఎస్ వేదికగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 14 జట్లు పాల్గొన్నట్లు పోటీల కన్వీనర్ సదానందం తెలిపారు. ఈ పోటీల్లో విజేతగా ఇనుగుర్తి జట్టు నిలువగా వీరికి రూ. 10వేల నగదును అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన కాకతీయ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టుకు రూ.5వేల నగదును అందజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీడీ డీఎస్పీ రవికుమార్ హాజరై మాట్లాడారు. యువత తప్పనిసరిగా క్రీడల్లో ప్రాతినిధ్యం వహించాలని అన్నారు. కార్యక్రమంలో నిర్వహణ కార్యదర్శి కేఎంసీ పీడీ ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు సుధాకర్‌రెడ్డి, కోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మరుగుదొడ్లు ప్రారంభం

వరంగల్ చౌరస్తా, జనవరి 06: వరంగల్ ఇస్లామియా ఎయిడెడ్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను కార్పొరేటర్ గుండా ప్రకాష్‌రావు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడీఎఫ్‌ను విజయవంతం చేయడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ వరంగల్‌కు సహకరించాలని కోరారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు, ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయనను పాఠశాల సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సొసైటీ అధ్యక్షుడు ఖాజా జమీరుద్దీన్, డీఈ రవీందర్, ఏఈ సౌజన్య, సీతారాం, పాఠశాల హెచ్‌ఎం ఖాజా ఖలీమోద్దీన్, ఉపాధ్యాయులు తన్వీర్, నజ్ముద్దీన్, నయీమ్, యాకూబ్ పాల్గొన్నారు.



గుండా ప్రకాశ్‌ను సన్మానిస్తున్న పాఠశాల సొసైటీ సభ్యులు

'గౌరవ వేతనం ఇవ్వాలి'

పోచమ్మమైదాన్, జనవరి 06: గ్రామాలు, డివిజన్లలో ఏళ్ల తరబడి ప్రజాప్రతినిధులుగా పనిచేసి, ఖాళీగా ఉన్న తమకు ప్రభుత్వం గౌరవ వేతనం చెల్లించాలని పలువురు మాజీ ప్రతినిధులు కోరారు. వరంగల్ కొత్తవాడలోని అమరవీరులస్తూపం వద్ద తూర్పు నియోజకవర్గ మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఫోరంగా ఏర్పడి శనివారం సమావేశం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో యెలుగం వీరస్వామి, దార సుహాసిని, జన్ను పూర్ణప్రసాద్, గుడిబోయిన మణిగోపాల్, పల్లెపు రవి, రోకల భాస్కర్, దూపం సంపత్, జన్ను ఎలిజబెత్, యెలుగం చిన భద్రయ్య, బస్వరాజు కుమారస్వామి, జన్ను అహరోన్ పాల్గొన్నారు.

'రెన్యువల్ జీవోను వెంటనే రద్దు చేయాలి'

కాశీబుగ్గ: అడ్తిదారుల లైసెన్స్ రెన్యువల్ సందర్భంగా రూ.10లక్షల బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలని విడుదల చేసిన జీవో నెం.58ని వెంటనే రద్దు చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని చాంబర్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. శనివారం ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఇన్‌చార్జి జేడీఎం ఉప్పుల శ్రీనివాస్, చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, కార్యదర్శి పోలెపాక నిర్మలను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కటకం పెంటయ్య, గోరంటల యాదగిరి, దుగ్యాల గోపాల్‌రావు తదితరులున్నారు.

ఉత్తమ ర్యాంకు సాధించాలి

వరంగల్, నమస్తేతెలంగాణ: స్వచ్ఛ సర్వేక్షన్-18లో వరంగల్ నగరం ఉత్తమ ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి అన్నారు. శనివారం బల్దియా కౌన్సిల్‌హాల్‌లో కార్పొరేషన్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్, సిటీజన్ ఫీడ్‌బ్యాక్‌ల నిర్వహణపై ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వచ్ఛసర్వేక్షన్‌లో దేశంలోని అనేక నగరాలు పోటీపడుతున్నాయని, చారిత్రక వరంగల్‌కు ఉత్తమ ర్యాంకు వచ్చేలా ఉద్యోగులంతా కృషి చేయాలన్నారు. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న వారు పారిశుద్య సమస్యలను పోస్ట్ చేసిన వెంటనే సిబ్బంది వాటిని పరిష్కరించాలని సూచించారు. అలాగే 1969 నెంబర్‌కు మిస్డ్‌కాల్ ఇస్తే వెంటనే కాల్ వస్తుందని, ఆరు ప్రశ్నలు అడుగుతారని, వాటికి సమాధానాలు చెప్పాలని తెలిపారు. ఇలా చేస్తేనే అత్యుత్తమ ర్యాంకు సాధ్యమవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా 4041 నగరాలు పోటీ పడుతున్న నేపథ్యంలో స్వచ్ఛతయాప్ డౌన్‌లోడ్‌లో వరంగల్ 40వ స్థానంలో ఉందని ఆయన వివరించారు. సమావేశంలో ఎస్‌ఈ శివరాజ్, సిటీ ప్లానర్ శ్యామ్‌కుమార్, టీవో శాంతికుమార్, ఈఈ భిక్షపతి, ఏసీపీలు మహిపాల్‌రెడ్డి, సాంబయ్య, ఆర్‌వో అబ్బాస్, శానిటరీ సూపర్‌వైజర్లు సుధాకర్, సురేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంహెచ్‌వో రాజారెడ్డి, హాజరైన ఉద్యోగులు


సభావేదిక ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కొండా మురళి

మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన

వరంగల్ చౌరస్తా, జనవరి 06: 13న రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటన సందర్భంగా ఎమ్మెల్సీ కొండా మురళి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈమేరకు శనివారం వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద చేపడుతున్న పనులను పరిశీలించారు. మంత్రి పర్యటనను దృష్టిలో పెట్టుకొని పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సత్యనారాయణ, ఈఈ లక్ష్మణ్, డీఈ వెంకటేశ్, ఏసీపీ ప్రభాకర్‌రావు, ఇంతేజార్‌గంజ్, మిల్స్‌కాలనీ, మట్టెవాడ సీఐలు, సిబ్బంది, పలువురు టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెద్ద ఎత్తున తరలిరావాలి

13న మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా చేపట్టనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కార్పొరేటర్ మేడిద రజిత, ఖిలావరంగల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కేడల జనార్దన్ కోరారు. శనివారం వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'ఉద్యమకారులను ఆదుకోవాలి'

మట్టెవాడ, జనవరి 06: తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ మరుపల్లి రవి కోరారు. ఈమేరకు పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను సీఎం దృష్టికి తప్పకుండా తీసుకుపోతానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కందుకూరి చంద్రమోహన్, రహీమున్నీసాబేగం, రాజశేఖర్, పరుశురాం, నెల్సన్, సోమేశ్వర్, రవి, మంజుల, యాదగిరి, మధుకర్, నరేశ్, రమాదేవి ఉన్నారు.


రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కరీమాబాద్, జనవరి 06: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో గుత్తేదార్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి అన్నారు. ఉర్సు బైపాస్ రోడ్డు నుంచి నల్లరాళ్ల మీదుగా చేపడుతున్న మట్టి రోడ్డు పనులను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంట్రాక్టర్లు అధికారుల సలహాలతో పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్వర్లు, వర్క్ఇన్‌స్పెక్టర్ సుధాకర్, మరుపల్ల గౌతమ్, భీముని ప్రశాంత్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీగా రంజిత్

కరీమాబాద్, జనవరి 06: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ అర్బన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా కరీమాబాద్ ప్రాంతానికి చెందిన సాదుల రంజిత్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా రంజిత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చీర భరత్‌కుమార్, కొండా దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, సంఘం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తానని పేర్కొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణలు

కరీమాబాద్: ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఎమ్మెల్యే కొండా సురేఖ చిత్రపటాలతో టీఆర్‌ఎస్ నాయకుడు కోడం శివకృష్ణ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్సీ కొండా మురళి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కత్తెరశాల వేణుగోపాల్, కత్తెరశాల శ్రీధర్, కత్తెరశాల వేణుమాధవ్ పాల్గొన్నారు. అదేవిధంగా శివనగర్‌లోని శ్రీవైష్ణవ సంఘంలో శేషాచార్యులు, రామనరసింహాచార్యుల ఆధ్వర్యంలో రఘునాథాచార్యులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సేవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, రంగాచార్యులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎంజీఎం: ఎంజీఎం ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గౌరవాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ నేతృత్వంలో శనివారం సూపరింటెండెంట్ డాక్టర్ దొడ్డ రమేశ్‌కుమార్‌తో కలిసి ప్రత్యేక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్‌భాస్కర్ పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఆర్‌ఎంవో డాక్టర్ మల్లేశ్వర్, సీనియర్ వైద్యులు బందెల మోహన్‌రావు, ఎంప్లాయిస్ అధ్యక్షుడు మహమూద్ అన్సారీ, కార్యదర్శి గజవెల్లి సతీశ్, సిద్ధయ్యాచారి, ఉపాధ్యక్షులు రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, సరిత, జ్యోతి, భిక్షపతి, హరిప్రసాద్, విజేందర్, శ్రీకాంత్, శ్రావణి, రామ్‌రాజ్ పాల్గొన్నారు.

విశ్వనాథరావుకు నివాళి

కరీమాబాద్, జనవరి 06: ఇటీవల మరణించిన ప్రజా వైద్యుడు వొడితెల విశ్వనాథరావుకు జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. శనివారం కరీంబాద్‌లోని విద్యార్థి స్పోర్ట్స్ క్లబ్ ఆవరణలో జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి చిట్యాల సోమ్‌రాజ్ అధ్యక్షతన డాక్టర్ వొడితెల విశ్వనాథరావు సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు వక్తలు యోగా కు డాక్టర్ వొడితెల విశ్వనాథరావు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కైలాస్ యాదవ్, డాక్టర్ సాయికుమార్, వొగిలిశెట్టి యుగేందర్, మండ రాజు, జగదీశ్వర్, వీరస్వామి, నాగరాజు, కుమారస్వామి, రవితేజ పాల్గొన్నారు. కాగా డాక్టర్ వొడితెల విశ్వనాథరావు మరణంతో జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఉన్న కైలాస్‌యాదవ్ ఇన్‌చార్జి అధ్యక్షుడిగా వ్యవహరించాలని కమిటీ తీర్మానించింది.


నివాళులు అర్పిస్తున్న యోగా అసోసియేషన్ సభ్యులు

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

మట్టెవాడ, జనవరి 06: వరంగల్ బాలానగర శ్రీవేంకటేశ్వరాలయ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈమేరకు శనివారం ఆలయంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఈనెల19 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు, ఆలయ ముఖ్య అర్చకులు నర్సింహాచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, శ్రీధరాచార్యులు, నందనాచార్యులు, వెంకటాచార్యులు, సిబ్బంది, మాజీ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన కట్టయ్య

కరీమాబాద్, జనవరి 06: తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన బొమ్మల కట్టయ్య శనివారం బాధ్యతలను స్వీకరించారు. కమిషన్ చైర్మన్ మహ్మద్ కమరుద్దీన్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి

మిల్స్‌కాలనీ, జనవరి 06: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని 4వ డివిజన్ కార్పొరేటర్ బిల్ల కవిత అన్నారు. తూర్పుకోటలోని పశువైద్యశాలలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడారు. రైతులు వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రీశైలం, మాధవి, టీఆర్‌ఎస్ నాయకులు బిల్ల శ్రీకాంత్, సిరబోయిన ఎల్లయ్య, సంగరబోయిన విజయ్, చింతం రమేశ్, దుమాల శంకర్‌రావు, ప్రభాకర్, రాజు తదితరులున్నారు.

శ్రీనివాస్‌కు 'నృత్య కౌముది' అవార్డు

పోచమ్మమైదాన్, జనవరి 06: దేశాయిపేట రోడ్డులోని నటరాజ కళా కృష్ణ నృత్య జ్యోతి అకాడమీకి చెందిన పేరిణి కళాకారుడు తొటం శ్రీనివాస్‌కు 'నృత్య కౌముది' అవార్డు ప్రదానం చేశారు. ఏలూరులో నిర్వహించిన అభినయ నృత్య జ్యోతి 22వ వార్షికోత్సవం సందర్భంగా అవార్డు అందజేశారు. ఈసందర్భంగా కొత్తవాడ తుమ్మలకుంటకు చెందిన చేనేత కార్మికుడు మొగిలి కుమారుడు శ్రీనివాస్ అవార్డు సాధించడంపై శనివారం అకాడమీ కార్యాలయంలో మొత్కూరి చంద్రకళ రామకృష్ణ, గజ్జెల రంజిత్‌కుమార్, నవ్యజ, సభ్యులు ఘనంగా సన్మానించారు.

వాగ్దేవిలో కొనసాగుతున్న జాతీయ సదస్సు

కరీమాబాద్, జనవరి 06: బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో జాతీయస్థాయి విద్యార్థి సదస్సు శనివారం రెండో రోజు కొనసాగింది. ఐఈఈఈ ఆల్ హైదరాబాద్ కంప్యూటర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సులో వాగ్దేవి పాలనాధికారి సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో అవకాశాలను కల్పించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బాలప్రసాద్, శర్మ, ప్రసాదరావు, శివశర్మ, ప్రసాద్, శ్రీదేవి, నాగరాజు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు


కేక్ కట్ చేస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు సురేశ్

'ప్రభుత్వం దృష్టికి చేనేత కార్మికుల సమస్యలు'

పోచమ్మమైదాన్, జనవరి 06: చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర వీవర్స్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'మగ్గం వద్దకే మనం' కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తవాడలోని మట్టెవాడ చేనేత సహకార సంఘాన్ని సందర్శించారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్మికుల మధ్య ఆయన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొలిపాక మదనయ్య, మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశ్, చేనేత జాతీయ అవార్డు గ్రహీత పిట్ట రాములు, వర్తక సంఘం అధ్యక్షుడు ఆడెపు రవీందర్, ఫౌండేషన్ కార్యదర్శి గూడూరు ఎల్లయ్య, రాయిని సురేశ్, ఓదేలు, సమ్మయ్య, రవి, రవీందర్ పాల్గొన్నారు.

హమారా వరంగల్
ntnews.com ntwarangal.com

‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

డీఈవో నారాయణరెడ్డి

హన్మకొండ, నమస్తేతెలంగాణ: వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల్లోని పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని వరంగల్ అర్బన్, రూరల్ డీఈవో నారాయణరెడ్డి అన్నారు. పదో తరగతిలో ఇంగ్లిష్‌లో ఉత్తమ ఫలితాలను సాధించడం కోసం ఎల్టా ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ఇంగ్లిష్ ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని హన్మకొండ డైట్, చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించింది. ఈ శిక్షణ కార్యక్రమానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు శిక్షణను ఉపయోగించుకొని మరింత మెరుగ్గా బోధించాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లిష్‌లో రాణించే విధంగా బోధించాలన్నారు. ఈ సందర్భంగా ఎల్టా రూపొందించిన ప్రాక్టీస్ పేపర్లను, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. కేడీసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, వినయధర్మరాజు, లక్ష్మణ్, వెంకటేశ్వర్‌రావుల శిక్షణ తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్టా వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని కొమురయ్య, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, టీవీ రావు, లక్ష్మణ్, మోహన్, పీవీ రమణ, ఆనంద్, మహేంద్రనాథ్, జుబేదా, సంజీవయ్య, సలీంపాషా, రాణి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నారాయణరెడ్డి


హాజరైన ఉపాధ్యాయులు

రేపు అంబేద్కర్ జీవిత చరిత్రపై లైవ్‌డ్రామా

అర్బన్ కలెక్టరేట్: రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8న నగరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై సంఘం శరణం గచ్ఛామి లైవ్ డ్రామా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆమ్రపాలి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 6గంటలకు ఖిలా వరంగల్ రోడ్డులోని యాకూబ్‌పుర చింతల్ బ్రిడ్జి సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో హైదరాబాద్‌కు చెందిన శాంతి చక్ర ఇంటర్నేషనల్ కళాకా రుల ఆధ్వర్యలో ఈ ప్రదర్శన జరుగుతుందన్నారు. ప్రదర్శనను తిలకించేందు కు నగరంలోని సాంఘీక సంక్షేమ వసతి గృహాలతో పాటు కళాభిమానులు, తదితరులు హాజరుకావచ్చని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


ఎంపికైన జట్టు

జూడో పోటీలకు కేయూ జట్టు ఎంపిక

హన్మకొండ, నమస్తే తెలంగాణ: ఈనెల 9న నుంచి 11వ తేదీ వరకు చండీగడ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో జరుగుతున్న ఇంటర్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జూడో పోటీలకు కేయూ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు కేయూ క్రీడా కార్యదర్శి డాక్టర్ గాదె పాణి ప్రకటించారు. జట్టులో రాజేశ్, అనిల్, ఈశ్వర్, రోహిత్, శరత్, లక్ష్మణ్, సాయికృష్ణలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఖమ్మం యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు కోచ్, మేనేజర్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు.

పోటీపరీక్షలకు ఉచిత శిక్షణ

నయీంనగర్: గ్రూప్-4, కానిస్టేబుల్ ఉద్యోగాలకు జయశంకర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు మల్లోజ్ సత్యనారాయణచారి తెలిపారు. జనవరి 8 నుంచి ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకు 100 మందికి అవకాశం కల్పిస్తామన్నా రు. 2 నెలలు జరిగే శిక్షణా తరగతులను అభ్యర్థులు వినియోగించుకోవాలని, వివరాలకు 9908797575 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భీమారం: వివిధరంగాల్లో విశిష్టసేవలు చేసిన వారికి భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో 50 మందికి రాష్ట్రస్థాయి పురస్కారాలు అందిస్తామని భారతీయ దళిత సాహిత్య అకాడమీ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల కిశోర్ శనివారం తెలిపారు. అర్హుల వివరాలు, సేవా కార్యక్రమాలను పొందుపరిచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ దళిత రచయితల ప్రథమ సదస్సును ఫిబ్రవరి4న ఫాతిమానగర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

‘ఒయాసిస్’లో అన్నదానం

హన్మకొండ,నమస్తేతెలంగాణ: హన్మకొండ వడ్డేపల్లిలోని ఒయాసిస్ అనాథాశ్రమంలో సులక్ష్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మండువ సంతోష్ జన్మదినాన్ని పురస్కరించుకొని అనాథ పిల్లలకు అన్నదానం చేసి, పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రముఖ సాహితీవేత్త తన్నమరాజు గిరిజ మనోహర్‌బాబు, రంజిత్, విక్రం, ఆకాశ్, వినయ్, కార్తీక్, నిర్వాహకుడు చంద్రప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కేయూలో విద్యార్థుల ధర్నా

పరీక్షల్లో కావాలనే ఫెయిల్ చేశారంటూ నిరసన

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కేయూలో కెమిస్ట్రీ విభాగానికి చెందిన అధ్యాపకులు పక్షపాత వైఖరితో విద్యార్థులను పీజీ పరీక్షలో ఫెయిల్ చేశారని ఆరోపిస్తూ విద్యార్థులు శనివారం పరీక్షల విభాగం ఎదుట ఆందోళన చేపట్టి, బైఠాయించారు. కేయూ పరిధిలోని అ న్ని పీజీ కళాశాలలకు చెంది న కెమిస్ట్రీ విభాగ విద్యార్థులు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూనివర్సిటీ కెమిస్ట్రీ సమాధాన పత్రాల వాల్యూవేషన్‌లో అక్రమాలు చోటుచేసుకున్నాయని, అధ్యాపకులు తమ మధ్య విభేదాలను విద్యార్థులపై చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలో 0 నుంచి 5శాతం మాత్రమే ఉత్తీర్ణత ఉందని, దీనిపై వెంటనే విచారణ జరిపించాలని, విద్యార్థులకు ఎలాంటి రుసుము లేకుండా రివాల్యూవేషన్ చేయించాలని ఏబీవీపీ కేయూ అధ్యక్షుడు రాంబాబు డిమాండ్‌చేశారు. పరీక్షల వాల్యూవేషన్లో చేతివాటం చూపిన అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈవిషయంలో పరీక్షల అదనపు నియంత్రాణాధికారి ప్రొఫెసర్ రాంచందర్ జరిగిన విషయాన్ని వీసీ, రిజిస్ట్రార్‌ల దృష్టికి తీసుకెళ్తామని, వారు ప్రస్తుతం అందుబాటులో లేరని తెలుపడంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు. నిరసనలో ఈర్ల రాకేశ్, రాజేశ్, సతీశ్, సుమన్, సందీప్, మల్లేశ్, క్రాంతికుమార్, శ్రీకర్, వసంతరావు, నాగసుమన్ పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ, మానసికోల్లాసం

కేయూ సీఐ సతీశ్‌బాబు


హన్మకొండ,నమస్తేతెలంగాణ: క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని కేయూ సీఐ సతీశ్‌బాబు అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజినీర్స్ డే సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ పోటీలను సీఐ శనివారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ కోసం నిత్యం క్రీడలను ఆడాలని సూచించారు. గెలుపుతో పని లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. అలాగే క్రీడలతోనే మానసికోల్లాసమని చెప్పారు. కార్యక్రమంలో కేయూ ఏబీవీపీ అధ్యక్షుడు రాంబాబు, మల్లేశ్, ఈర్ల రాకేశ్, రాజేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సతీశ్‌బాబు

ధూమపాన నిషేధ చట్టం అమలు చేయాలి

నయీంనగర్: బహిరంగ ప్రదేశాల్లో ధూమపాన నిషేధ చట్టం అమలు చేయాలని లా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జిల్లా అధ్యక్షురాలు ఉప్పుల రోజా అన్నారు. ధూమపానం చేయడాన్ని నిషేధించాలని కోరుతూ నల్లరిబ్బన్లు ధరించి హెడ్‌క్వార్టర్ జంక్షన్‌లో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లాగా పోలీసులు పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కల్వాల కిషోర్, రాష్ట్ర ఉమ్మడి కార్యదర్శి శ్రీనివాస్, ప్రసన్నకుమారి, నవ్య, కవిత, అనిల్, రాజు, భవానీప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న విద్యార్థులు

నేడు పెన్షనర్ల సమావేశం

హన్మకొండ, నమస్తేతెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ హన్మకొండ నగర శాఖ సమావేశాన్ని ఆదివారం ఉదయం 10.30లకు హన్మకొండ రాంనగర్‌లోని సంఘం కార్యాలయంలో నిర్వహించనున్నామని అధ్యక్షుడు కటకం మధుసూదన్, ప్రధాన కార్యదర్శిరాఘువులు తెలిపారు. ఈనెల 15న హన్మకొండ నగర శాఖ కార్యవర్గానికి ఎన్నికలను నిర్వహించనున్నామని, కార్యవర్గానికి ఇది చివరి సమావేశమని పేర్కొన్నారు. పెన్షనర్లు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ పెన్షనర్ల సమావేశం


న్యూశాయంపేట: ప్రభుత్వ పెన్షనర్ల సమావేశాన్ని ఆదివారం ఉదయం 10.30 గంటలకు సుబేదారిలోని అవోపా కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఖాజా మోయినోద్దిన్, సహాయకార్యదర్శి వీరస్వామి పాల్గొన్నారు.

‘కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి’

న్యూశాయంపేట: విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి సంక్షేమ సమాఖ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు తొవిటి సదానందచారి కోరారు. బాలసముద్రం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పా టు చేసి మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటాచారి, ఉపాధ్యక్షులు విద్యాసాగర్, కిరణ్‌కుమార్, మహిళా సహాయ కార్యదర్శి రమ్య, రాష్ట్ర కోషాధికారి శారద, విజయ తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో గురుకుల్ విద్యార్థుల ప్రతిభ

హన్మకొండ,నమస్తేతెలంగాణ: అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్ స్కాలర్‌షిప్ ఎలిజిబులిటీ టెస్ట్‌లో హన్మకొండ బాలసముద్రంలోని గురుకుల్ ది స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల హెచ్ఎం రవి, కరస్పాండెట్ విజయ్‌కుమార్ తెలిపారు. సహస్రరావు రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకు, శ్రీరామ్ మూడో ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను యాజమాన్యం శుక్రవారం అభినందించింది. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు అనిల్‌కుమార్, దేవేందర్, డీవీ రావు, అరవింద్, శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు పండ్లను పంపిణీ చేస్తున్న సంతోష్

వృద్ధాశ్రమానికి నిత్యావసరాల అందజేత

కాజీపేట: కాజీపేట పట్టణం బాలాజీనగర్‌లోని అమ్మ అనాథ వృద్ధాశ్రమానికి నగరంలోని సుప్రియ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, వాగ్దేవి కళాశాల విద్యార్థులు సంయుక్తంగా శనివారం నిత్యావసర వస్తువులను అందజేశారు. అలాగే పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లవన్, ఆశ్రమ నిర్వాహకురాలు అమ్మ శ్రీదేవి, ఫౌండేషన్ సభ్యులు సాగర్, మహేశ్, రమేశ్, వంశీ, శివకుమార్, గణేశ్, శివుడు, సతీశ్, అభిలాష్, రణధీర్, రాజు, అధ్యాపకులు రజినీకాంత్, ఆశ్రమసభ్యులు గడ్డం కేశవమూర్తి, పెసరు రవికిశోర్, వాణి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ టీఎన్‌జీవో కార్యవర్గం ఎన్నిక

అర్బన్ కలెక్టరేట్: జిల్లా మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ టీఎన్‌జీవో అనుబంధ కార్యవర్గాన్ని శుక్రవారం రాత్రి ఎన్నుకున్నారు. హన్మకొండలోని ఐసీడీఎస్ పీడీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా పీ రామచంద్రమూర్తి, ప్రధానకార్యదర్శులుగా లక్కిరెడ్డి ఇంద్రసే నారెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షురాలిగా తిరుపతమ్మ, సంయుక్త కార్యదర్శిగా శ్రీదేవి, కోశాధికారిగా కల్యాణి, ఆర్గనైసింగ్ సెక్రటరీగా రఘువీర్, పబ్లిసిటీ సెక్రటరీగా అనిత, కార్యవర్గ సభ్యులుగా నిర్మల, భానుకిరణ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు రాష్ట్ర అడహాక్ కమిటీ ప్రతినిధులు పున్నారెడ్డి, శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగాయి.



రాంచంద్రమూర్తి, ఇంద్రసేనారెడ్డి

హమారా వరంగల్

ntnews.com ntwarangal.com

బిల్ కలెక్టర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి



కలెక్టరేట్‌లో నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

పంచాయతీరాజ్ ఉద్యోగుల ఫోరం ఆధ్వర్యంలో నిరసన

అర్బన్ కలెక్టరేట్, జనవరి 06: నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల పరిధిలోని పోతంగల్ గ్రామ పంచాయతీ బిల్‌కలెక్టర్ అఖిల్ అహ్మద్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వరంగల్ అర్బన్ జిల్లా తెలంగాణ పంచాయతీ ఉద్యోగుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం టీఎన్‌జీవో నాయకులతో కలసి ఫోరం సభ్యులు, పంచాయతీ సిబ్బంది కలెక్టరేట్‌లోని డీఆర్‌వో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. బిల్ కలెక్టర్ అఖిల్ అహ్మద్ విధి నిర్వహణలో భాగంగా పింఛన్లు పంపిణీ చేస్తున్న క్రమంలో గురువారం కొంతమంది కత్తులతో పొడిచి దాడి చేసి ప్రయత్నం చేశారని, ప్రస్తుతం సదరు బిల్‌కలెక్టర్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని అన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కే శోభకు వినతి పత్రాన్ని అందజేశారు. నిరసన కార్యక్రమంలో టీఎన్‌జీవో నాయకులు రాజేశ్‌కుమార్‌గౌడ్, రాంకిషన్, రామూనాయర్, సోమయ్య, తెలంగాణ పంచాయతీ ఉద్యోగుల ఫోరం నాయకులు చాతాళ్ల సదానందం, గూడెల్లి లక్ష్మణ్‌కుమార్, పంచాయతీ సెక్రటరీల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచాలి

హన్మకొండ,నమస్తేతెలంగాణ: వరంగల్ రూరల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపర్చాలని రూరల్ జిల్లా విద్యాశాఖాధికారి కే నారాయణరెడ్డి సూచించారు. పలు మండల విద్యా శాఖ కార్యాలయాలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలతో డీఈవో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రూరల్ జిల్లాలో ఆగస్టు నుంచి నిర్వహించనున్న ఎల్ఈపీ త్రిఆర్స్ కార్యక్రమ అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో మాట్లాడారు. జిల్లాలో నిర్వహించిన ఫార్మేటివ్, సమ్మేటివ్ పరీక్ష నిర్వహణ తీరుపై రాష్ట్ర పరిశీలక బృందం ఆనెల 5, 6తేదీల్లో వివిధ మండలాల్లో పర్యటించినట్లు డీఈవో తెలిపారు. సమావేశంలో సెక్టోరియల్ అధికారులు సంధ్యారాణి, సంపత్, డీసీఈబీ సెక్రటరీ పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు ఉపాధి శిక్షణ

అర్బన్ కలెక్టరేట్: అర్బన్ జిల్లా పరిధిలోని కిషోర బాలికలు(బడి మాని వేసిన బాలికలు మాత్రమే)కు వృత్తివిద్య శిక్షణ, రెండు నెలల కంప్యూటర్ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు మహిళా శిశు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఈ శైలజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులై 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికల నుంచి మాత్రమే దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హత ఉన్న బాలికలు కుల, ఆదాయ, నివాస, స్టడీ సర్టిఫికెట్లుతో పాటు ఆధార్‌కార్డు, 4 పాస్‌ఫొటోలను జత చేసి ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5గంటలలోగా మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం నందు దరఖాస్తు అందజేయాలని ఆమె ఆప్రకటనలో పేర్కొన్నారు.

నిరుద్యోగ వికలాంగులకు ఉచిత శిక్షణ

అర్బన్ కలెక్టరేట్: జిల్లా పరిధిలోని నిరుద్యోగ వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఉద్యోగ నియామక పోటీ పరీక్షలకు ఫ్రీ ఎగ్జామ్ కోచింగ్ ఇవ్వనున్నట్లు మహిళా శిశు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఈ శైలజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు 18 సంవత్సరాల నుంచి 54 సంవత్సరాల లోపు ఉండి డిగ్రీ ఆపై చదివిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 20లోగా ధ్రువీకరణ పత్రాలను జతపరిచి హన్మకొండ రాంనగర్ డాక్టర్ శ్రీనివాస్ ఆస్పత్రి వద్ద ఉన్న మహిళా శిశు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సాయంత్రం 5గంటలలోగా అందజేయాలనాన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2లక్షలకు మించరాదని, ఆదాయం, కుల, నివాసం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డుతో పాటు రెండు పాస్‌ఫోర్టు సైజు ఫొటోలు జతచేయాలన్నారు. దరఖాస్తు నమూనాకు www.wdc.telangana.gov.in/www.tvcc.telangan.gov.in అనే వెబ్‌సైట్‌లో చూడాలని అన్నారు. వివరాలకు 0870-2505359నంబర్లో సంప్రదించవచ్చని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చైతన్య డిగ్రీ, పీజీ ఫలితాలు విడుదల

నయీంనగర్, జనవరి06: చైతన్య అటానమస్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫలితాలను శనివారం కళాశాల కరస్పాండెంట్ పురుషోత్తమ్‌రెడ్డి విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎం రవీందర్ తెలిపారు. డిగ్రీలో 65.7 శాతం, పీజీలో 92.59శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బీఎన్ అనురాధ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సుందర్‌రామ్, డాక్టర్ వీరవెంకటయ్య, ఉపపరీక్షల నియంత్రణాధికారులు అమిరెడ్డిరాజు, మనోజ్‌కుమార్‌రెడ్డి, ఎం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

సుబేదారి: 37వ డివిజన్ రెవెన్యూ కాలనీలోని ప్రగతినగర్‌లో మహిళల కు సహృదయ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మహ్మద్ యాకూబ్ శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా యాకూబీ మాట్లాడుతూ.. హైదారాబాద్‌కు చెందిన న్యాయవాది సుబ్బారెడ్డి సహాయంతో దుప్పట్లను పంపిణీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో సత్తార్, తాజొద్దీన్, ప్రమీల, లక్ష్మి, జమీలాబీ తదితరులు పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్‌ను శిక్షించాలి

ఫిజియోథెరపీ వైద్యుల అసోసియేషన్ డిమాండ్

సుబేదారి: గాయకుడు గజల్ శ్రీనివాస్ తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఫిజియోథెరపీ వైద్యం చేయించుకుంటున్నాని చెప్పడం సిగ్గుచేటని ఫిజియోథెరపీ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ అన్నారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫిజియోథెరపీ వృత్తిని కించపరిచే విధంగా మాట్లాడిన గజల్ శ్రీనివాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో ఫిజియోథెరపీ వైద్యుల అసోసియేషన్ నాయకులు డాక్టర్స్ రాము, యాకూబ్, శంకర్, దీపిక, నిహారికతోపాటు పలువురు పాల్గొన్నారు.

బీజేపీపై ఆరోపణలు మానుకోవాలి

రావు పద్మ



మాట్లాడుతున్న ధర్మారావు

నయీంనగర్: బీజేపీపై ఆరోపణలు చేయడం మానుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. 44వ డివిజన్‌లో ఆమే విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ.. కేవలం అభివృద్ధిపై మాట్లాడాలే కాని లేనిపోని వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ.. బీజేపీ మతతత్వ పార్టీ అని అనడం సరికాదని అన్నారు. సమావేశంలో అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డి, 44వ డివిజన్ ఉప ఎన్నిక అభ్యర్థి కొలను సంతోష్‌రెడ్డి, నరహరి వేణుగోపాల్, దొంతుల వాసుదేవారెడ్డి, రఘోత్తమ్‌రెడ్డి, శనిగరం విజయ్‌కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తరుణ్‌రెడ్డి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ తరుణ్‌రెడ్డి

సిద్ధార్థనగర్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని జీఎస్టీ అధికారి అసిస్టెంట్ కమిషనర్ తరుణ్‌రెడ్డి అన్నారు. శనివారం ఫాతిమానగర్‌లోని సెయింట్ గాబ్రియేల్ స్కూల్ వార్షికోత్సవాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ జైకో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సాహిత్య, సాంస్కృతిక, క్రీడల పోటీల్లో గెలుపొందిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ చాయరతన్, ఆంధ్రప్రదేశ్ జనరల్ పోలీస్ ఫార్మర్ డైరెక్టర్ ఎమ్ రతన్, ఫాదర్లు, సిస్టర్లు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

‘పునర్జన్మ ఇండిపెండెంట్’ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చిత్రబృందం

న్యూశాయంపేట: సహజ షారోన్ సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై మైక్రో షారోన్ ఎలివెటర్స్, మాక్స్‌కేర్ హాస్పిటల్స్ సమర్పించు పునర్జన్మ ఇండిపెండెంట్ సినిమా పోస్టర్‌ను చిత్రయూనిట్ ఆవిష్కరించింది. బాలసముద్రం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్రాంత డిప్యూటీ డీఈవో, నటుడు బూర విద్యాసాగర్ సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ.. అవయవదానంపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఈ సినిమా నిర్మించామని అన్నారు. అనంతరం చిత్ర డైరెక్టర్ డీఎల్ మూర్తి మాట్లాడుతూ.. డాక్టర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావుకు ఈ సినిమా అంకితమిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21న కాకతీయ మెడికల్ కళాశాల ఎన్ఆర్ఐ భవన్‌లో విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కథానాయకుడిగా అల్లాపురం దామోదర్, కథానాయకగా ప్రాచీసర్కార్, అనూష, మౌనిక, చంద్రకళ, ముఖ్యపాత్రదారులుగా బూర విద్యాసాగర్‌గౌడ్, ఎన్ఎస్ నాయక్ పోషిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో శ్రీధర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఒలింపియాడ్‌లో ‘షైన్’కు అగ్రస్థానం

హన్మకొండ,నమస్తేతెలంగాణ: శ్రీనివాస రామానుజన్ మాథ్స్ ఒలింపియాడ్ సెకండ్ లెవల్‌లో హన్మకొండ షైన్ విద్యాసంస్థలు రాష్ట్రస్థాయిలో అగ్రస్థానం సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సాయిచైతన్య, సఫాన్ అరీద్, ఎస్ అక్షిత, వర్షికారెడ్డి, శ్రీనిధి, ప్రమోద్‌యాదవ్, అన్షుతేజ, విశాల్ ప్రథమ, ద్వితీయ స్థానాలను పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన ఒలింపియాడ్‌లో తమ పాఠశాల విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పీ రాజేంద్రకుమార్, డాక్టర్ వేణుయాదవ్, అకాడమిక్ ఇన్‌చార్జి రమేష్, ప్రిన్సిపాల్ జీ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూనివర్సిటీల్లో మతోన్మాదుల జోక్యం తగదు

- కేరళ మాజీ మంత్రి వినయ్‌విశ్వం
- కేయూలో ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలు

హన్మకొండ,నమస్తేతెలంగాణ: విశ్వవిద్యాలయాల్లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మతోన్మాద జోక్యం పెరిగిపోయిందని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, కేరళ మాజీమంత్రి వినయ్ విశ్వం అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో శనివారం ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు ప్రారంభమయ్యాయి. కేయూ ఫిజిక్స్ సెమినార్ హాలులో ప్రారంభ సూచికంగా శ్వేత అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎస్ జాతీయ మాజీ అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. జాతీయ సమితి సమావేశాల్లో 29 రాష్ట్రాలకు చెందిన సమితి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీవుల్లా ఖాద్రీ అధ్యక్షతన ప్రారంభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వినయ్‌విశ్వం మాట్లాడుతూ.. మోదీ పాలనలో దళితలు, గిరిజనులు, మైనారిటీలపై దాడులు పెట్రేగిపోతున్నాయని అన్నారు. ప్రారంభ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేణు, శివరామకృష్ణ, జాతీయ కార్యవర్గసభ్యులు అశోక్ స్టాలిన్, సుబ్బారావు, రంగన్న, మహేశ్వరీ, రహేలా పర్వీన్, నితిన్, రంజిత్, రాజారాం, భానుప్రసాద్, నరేశ్, ద్రావిడ్, నాగార్జున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినయ్‌విశ్వం

NAMASTHE TELANGANA CLASSIFIEDS

- WANTED
- REAL ESTATE
- FOR SALE
- TO-LET
- EDUCATION
- AUTO MOBILES
- HEALTH CARE
- BUISNESS OFFER
- MARRIAGE BUREAU
- FINANCE

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

SERVICES

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-187266

WATER LEAKAGE

★అంజని వాటర్ ప్రూఫింగ్. బాత్‌రూమ్స్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్స్, రూఫ్స్, స్లాబ్స్,ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారెంటీతో చేయబడును. Ph: 8074400114 NT-192193

సిరి అసోసియేట్స్



★పర్సనల్, బిజినెస్, మార్టిగేజ్, పరిచెస్, హోం లోన్స్, పాన్ కార్డ్‌పై IT రిటర్న్స్ చేయించబడును. 1లక్ష నుండి 30 లక్షల వరకు కమిట్‌మెంట్ చిట్స్ ఇప్పించబడును. గ్రామల వారిగా ఏజెంట్స్ కావలెను. సెల్: 9666142226, 8886730301 NTW-182945

సాయి సేవాట్రస్టు

★వడ్డేపల్లిలోని సాయి సేవాట్రస్టు నందు వృద్ధాప్యములో స్వయముగా తమ పనులు తాము చేసుకోలేక మంచముకే పరిమితమైన వారికి నూతనంగా అన్ని వసతులలో అనుభవజ్ఞులైన నర్సుల పర్యవేక్షణలో గదులు కలవు. సెల్: 9705163663, 9959178832. NTW-187136

పేపర్ ప్లేట్ మిషన్స్ అమ్మబడును

★ప్రముఖ కంపెనీ చేయించబడిన పేపర్ ప్లేట్స్ మిషన్స్ బఫేట్ మరియు సిట్టింగ్ ప్లేట్స్ తయారు చేసే మిషన్స్ అమ్మబడును మరియు సర్వీస్, 1 year Warranty కలదు. Cont: 9985188057, 0870-2972555 NTW-000

SERVICES

★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822 NT-189822

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822. NT-189831

DISTRIBUTORS WANTED

★Distributors Wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call : 9703601111/ 9294005679. NT-51336

WANTED

jobs Apply Now!

★To Teach English, E.V.S. UKG, I & II and Maths I - V Classes. VIGNAN MODEL SCHOOL. E/M. Dharmaram. Cell:8341599333. NTW-87705

★Hema Hyundai Authorised Dealers for Hyundai Motors. Sales Executives: Any Graduate (2 Wheeler is must), with good Communication Skills. Receptionist: Good Looking Female Graduates with good communication skills. Walk in with resume on: 08-01-2018 between 11 am to 1pm. to Hema Motors (P) Ltd., Opp: Govt. ITI Mulugu Road, Warangal. Cell: 8008204442 NTW-418

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128. NLG_10622

★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675. NT-195426

★సొంత కంప్యూటర్ గల వారికి గొప్ప అవకాశం. ఇంటి దగ్గరే వుంటూ Vehicle Insu., form filling (Part/Full time) Work చేస్తూ నె|| 9000 నుండి 19000/- వరకు సంపాదన. Cont: Prime Tech. 9502174920. NT-195244

★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133. NT-195601

వెంటనే కావలెను

★స్టార్ట్ అప్ కంపెనీ కోసం సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతంతోపాటు ఫుడ్ మరియు కంపెనీ నుండి ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ కూడా ఇవ్వబడును. సెల్: 7032564292, 9321070411 NTW-187455

కేర్ టేకర్ కావలెను


★అమెరికాలోని కొలంబస్ పట్టణంలో 2 సం||ల బాబును పరిరక్షించడానికి 45 సం||లలోపు వయసు, విసా పాస్‌పోర్ట్ కల్గియున్న మహిళ కావలెను. సెల్: 9704246209, 9700385527. NTW-187514

కావలెను

★2 లేదా 3 సంవత్సరాల అనుభవం, LMVD లైసెన్స్ కలిగిన కార్ (CAR) డ్రైవర్స్ కావలెను. తేది: 8-1-2018 నాడు నేరుగా సంప్రదించగలరు. ఉ|| 11 గం||ల నుండి 1.00 వరకు. హేమా మోటార్స్, Opp: Govt. ITI, ములుగు రోడ్, వరంగల్. సెల్: 8008204442. NTW-418/A

★HNK హార్థిక్‌సాయి సిరామిక్స్ టైల్స్ & సానిటరీ బాత్రూమ్ ఫిట్టింగ్స్ షాపునందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & రిసెప్షనిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటింగ్ అనుభవం గల వారికి ప్రాధాన్యత. సెల్: 9848509677 NTW-000

REAL ESTATE



PLOT FOR SALE

★North Facing Open Plot 437-44 Sq. yards 6000/- Rate, Janperlu, Adarsh Nagar, Mandal Geesugonda, Wgl. Railway Station to 5 kms. Cell: 9949674619. NTW-182934

★గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్‌రోడ్డును అనుకోని DPS, HPS, IT పార్కుకు అతిసమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్ లోన్. పాక రవి. 9390792416. NTW-187515

★గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ మడికొండ NH168 రింగ్‌రోడ్డును అనుకోని DPS, HPS, IT పార్కుకు అతిసమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్ లోన్. కుమారస్వామి. 9849607768. NTW-187512

★గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లే అవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలలో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర: సబిత: 9866240507 NTW-187703

★వరంగల్ హైవే ఫేసింగ్ LP No.96/2016 గేటెడ్ లేఅవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618 NT-197009

★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907. NT-195427

★వరంగల్ సాక్షి ప్రెస్‌కు Oppలో 250గ|| వెస్ట్‌ఫేస్ ఓపెన్ ప్లాట్ 33' రోడ్ ఆనుకొని హైవేకు 2nd బిట్టు అమ్మబడును. డైరెక్ట్ సంప్ర|| నో బ్రోకర్స్. Ph: 9985333398 NT-195310

ప్లాట్లు కొనబడును

★జనచైతన్య, పెద్దంబరుపేట, కొహెడ, AK నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, పసుమాముల, తారామతిపేట, హైదరాబాద్ చుట్టు పక్కల ప్లాట్లు కొనబడును. Ph : 9247446108(BN RAO). NT-195406

FLAT FOR SALE

★Excise Colony Adj Bhavani Nagar 2&3 B/R Deluxe Flats for sales peacefull Locality Vitrified Tiles Smooth Finished Walls Teak Wood Doors UPVC Windows Intercom Facility No Common Walls GWMC Approved projects 100% Vaasthu Work in Progress Loans Can be Arranged. Cell: 9848045527 NTW-717

ఇండస్ట్రియల్ ప్లాట్లు అమ్మబడును

★జనగామ జిల్లాలో Hyd-Wgl హైవే ప్రక్కన అంబేద్కర్ నగర్ ఇండస్ట్రియల్ TSIIC ప్లాట్స్ 600, 1000, 1300, 10,000 చ.గజాల ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: 9701544470 NTW-187328

భూమి అమ్మబడును

★తూర్పు ముఖం గల భూమి 500-800 గజాల భూమి ఖమ్మం హైవేను ఆనుకొని చింతకుంట 'X' రోడ్ పంథని ఐనవోలు మండల్ వద్ద అమ్మబడును. క్లియర్ టైటిల్, హాస్పిటల్స్, అపార్ట్‌మెంట్స్, పెట్రోల్ పంపునకు అనుకూలం. సెల్: 8886049594. NTW-187459

BUILDING FOR SALE

★375 Sq. yards G+2 (2058X3 Sft.) Kothur Transformer to KUC Road 40 "x15" Roads N/Facing for Sale. Cont: 9885053560 NTW-187299

OLD NEWS PAPER FOR SALE

★ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగు, జయశంకర్ భూపాలపల్లి నందు గత 4 సం||ల పాత దినపత్రికలు అమ్మడానికి కలవు. ఔత్సాహికులు కళాశాల కార్యాలయంలో తేది: 09-01-2018 రోజున సంప్రదించి కొనుగోలు నందు పాల్గొనగలరు. సెల్: 9866192306 NTW-000

నూతన నటీనటులు కావలెను

★ ఫిబ్రవరి 14th ప్రారంభం కానున్న సినిమాలో నటించుటకు నూతన నటీనటులు కావలెను. స్త్రీ/పురుషులు వయస్సుతో అవసరం లేదు. సంప్ర: హంసలేఖ ఆర్ట్ క్రియేషన్స్. సెల్: 9391587672 NTW-187704

EDUCATION



DIRECT FINAL YEAR

★ఒక సంవత్సరంలో 10th, Inter, BA, B.Com., B.Sc., M.A., M.Com., MBA, MCA, BLISc, MLISc, Diploma, B.Tech. పూర్తి అగును. UGC, Approved University. MAHARSHI OPEN COLLEGE, Hnk, Wgl. Cell: 8374627898, 8977627898 NTW-3720

★Exams In Next Month, 10th, ఇంటర్, డిగ్రీ, పి.జి. డిప్లొమా, B.Tech, M.Tech, MBA, MCA, M.Phil, Ph.D. పూర్తి, Cont: DSR DISTANCE COLLEGE. Cell: 9346634381 NTW-187150

DISTANCE EDUCATION

★Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. 9030577221, 9392919190. KMM-17-18/15

★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087. NT-51583

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986. NT-197203

GRAND OPENING

On 7-1-2018

DTCP APPROVED LAYOUT

@ YADADRI

భూమి పూజ ఆఫర్

Per Sqyd 3999/-

Yadadri-Wangapally Main Road

9948087333
9948087444

WANTED

యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరికి అతి చేరువలో Z.P రోడ్డు కు ఆనుకోని ఉన్న D.T.C.P వెంచర్‌ను మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన (Mrkg) Agencices కావలెను. సంప్ర|| 94915 52727, 99499 00928

ఉచిత హోమియో కన్సల్టేషన్

★కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, బి.పి., షుగర్, స్త్రీల సమస్యలు, అస్థమా, సైనసైటీస్, కిడ్నీలలో రాళ్ళు, చర్మవ్యాధులు, దీర్ఘకాలిక సమస్యలకు సంప్ర: డా|| సునిత (15 సం||) Hnk, Wgl. Cont: 9502560802, 9908431655. NTW-3719

బట్టతలపై హేర్స్

★బట్టతలపై రీగ్రోత్ ఆయుర్వేదిక్ హేర్ ఆయిల్ కలదు. పీరియడ్ 3 నుంచి 6 నె|| 40 సం||లలోపు వారికి నమ్మకం లేకపోతె మీరు వాడినాక గ్రోత్ ప్రారంభం అయ్యాక మనీ ఇవ్వోచ్చు. సెల్: 9640066108, 7386086693 NTW-000

కావలెను

మా సంస్థలో ఉద్యోగాలకై కనీస విద్యార్హత: డిగ్రీ / MBA కల్గి ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం ఉన్న యువతీ, యువకులైన, అభ్యర్థు లను ఆహ్వానిస్తుంది. రూ|| 20,000/-ల వరకు జీతం. తేది: 07-01-2018 ఆదివారం ఉదయం 11 గంటలకు RLK కాంప్లెక్స్, హంటర్ రోడ్, వరంగల్ నందు ఇంటర్వ్యూలకై హాజరు కాగలరు.

సంప్రదించవలసిన సెల్

9490335383
9440405119
9704699900

WANTED BUILDING FOR SALE

A Building Consists of 10 to15 Rooms (6,000 Sq. Ft to 12,000 Sq. Ft area) for running a Primary School (Nursery to V) Area: Hanamkonda.

Contact: 9949553180

BEST OPPORTUNITY

★Part/Full Time work Opportunity camp conducting on 9th Jan 2018 at Weelness Office, Hanamkonda, 18 yrs. above, limited persons only. Book your Appointment. Cell: 9553839845. NTW-000

SEX SPECIALIST

★ఆపరేషన్ లేకుండా వరి బీజం, అర్ష మొలలు, అంగస్తంభన, శ్రీఘ్ర స్కలనం అన్ని రకాలైన సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అనుపమ క్లినిక్. డా. S.K. సర్కార్ D.N.Y.S. MIMS కొత్త బస్టాండ్, HNK. Cell: 9346366031. NTW-187278

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్ ?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రామ్‌పాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధు కోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

ఉచిత విద్యుత్ భేష్


జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

- 24గంటల కరంట్ ఇచ్చి సీఎం కేసీఆర్ చరిత్రను సృష్టించారు
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో
- సీఎంకు ఏకగ్రీవ ధన్యవాదాలు
- అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి
- అర్హులకే సంక్షేమ,అభివృద్ధి పథకాలు చెందాలి
- డిప్యూటీ సీఎం కడియం

సుబేదారి/రెడ్డికాలనీ, జనవరి06: సీఎం కేసీఆర్ సాహసోపేతంగా నూతన సంవ త్సరం నుంచి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంపై రాజకీయ పార్టీ లకతీతంగా జిల్లా పరిషత్ పాలకమండలి సభ్యులు హర్షధ్వానాలతో సీఎం కేసీఆర్‌కు ఏకగ్రీవంగా కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సమావేశంలో విద్యుత్, పశుసంవర్ధక, వ్యవసాయం, వైద్యఆరోగ్యం, విద్య, ఆర్‌అండ్‌బీ, డీఆర్‌డీవో, తదితర శాఖలపై చర్చించారు. ఈ సమావేశానికి వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల కలెక్టర్ ఆమ్రపాలి, మహబుబాబాద్, వరంగల్ ఎంపీలు అజ్మీరా సీతారాంనాయక్, పసునూరి దయాక ర్, పాలకుర్తి, పరకాల, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు. ముందుగా 24గంటల కరంట్ సరఫరాపై జెడ్పీ చైర్‌పర్సన్ పద్మ సీఎం కేసీఆర్ అభినందనలు చెప్పడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభ్యులు విద్యుత్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ లేక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారని, సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా లు, రాస్తారోకో చేసిన సంఘటనలు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే కరంట్ లేక తెలంగాణ అంధకారంగా మారుతుందని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సభ్యులు గుర్తుచేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో మూడున్నరేళ్ల పాలనలోనే విద్యుత్ సమస్యలు లేకుండా రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత దేశంలోనే సీఎం కేసీఆర్‌కు దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ డిప్యూటీ సీఎం కడియం శ్రీహ రి సభ్యుల ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు.

కూలి పనిచేసిన..!

తనకు వ్యవసాయం లేనప్పటికీ కూలీగా వ్యవసాయం చేసిన అనుభవం ఉందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఖానాపూర్ ఎంపీపీ రైతు సమన్వయ సమితిలను ఉద్దేశిస్తూ ఈ కమిటీలో కొంత మందికి డీఏపీ, యూరియా అంటే తెలియదని అన డంతో వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి రైతు సమన్వయ సమితిలో అందరూ రైతులే ఉన్నారు. తనకు వ్యవసాయం లేకున్నా కూలి పనిచేసిన అనుభవం ఉందని బదులివ్వడంలో నవ్వులు విరిశాయి. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు అర్హులైనవారికే అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. సంక్షేమ, అభివృద్ధి పథకాలు అసలైన లబ్ధిదారులు చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అధికారులు పనిచేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

గొర్రెలను రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గొల్లకురుమలకు ఉపాధి కల్పించడానికి గొర్రె ల పంపిణీ యూనిట్‌కు రూ.1.25 లక్షలు అందజేస్తోందని డిప్యూటీ సీఎం అన్నారు. అక్కడకక్కడా రీసైక్లింగ్ చేస్తున్న ఘటనలు చోటు చేసుకున్నాయని, ఈ విషయం పశుసంవర్ధక శాఖాధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్లు రెగ్యులర్‌గా మానిటరింగ్ చేసి రీసైక్లింగ్ జరకుండా చర్యలు చేపట్టాలని సూ చించారు. ఆరోగ్యంగా ఉన్న గొర్రెలను కొనుగోలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించి జబ్బుల నివారణకు శ్రద్ధ తీసుకోవాలని డిప్యూ టీ సీఎం కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,602 చెరువులు, కుంటల్లో పదిన్నర కోట్ల చేపపిల్లలు పోశామని, వీటి ద్వారా మత్స్యకారులకు మార్చి, ఏప్రిల్‌నాటికి రూ. వెయ్యి కోట్లకుపైగా ఆదాయం రా నుందని పేర్కొన్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి చర్యలు తీసుకుందని డిప్యూటీసీఎం శ్రీహరి తెలిపారు.


పాల్గొన్న జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు

విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు

24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు, ప్రత్యే కంగా విద్యుత్ అధికారులకు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితోపాటు సభ్యులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోపాటు ఉద్యోగుల కృషి మరిచి పోలేనిదన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు మూడు అంశాలపై ఆదేశా లు జారీ చేశారు. గ్రామాల్లో మిడిల్‌పోల్స్ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయని, ఇంటిపైనే తీగలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా సిబ్బందిని కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందులో అనుభవం ఉన్నవారిని తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జేఎల్‌ఎం నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట, కేశవా పూర్, నీరుకుళ్ల గ్రామాలకు కలిపి ఉన్న ఈ స్కూల్‌ను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియంగా మార్చాలన్నారు. లింగాలఘన్‌పూర్ జెడ్పీటీసీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పెంబర్తి, నెల్లుట్ల గ్రామాల్లో మాజీ మంత్రి పొన్నాల లక్ష్య య్య కోడలు వైశాలి, అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. వెంటనే వాటిపై సర్వే చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏటూరునాగారం జెడ్పీటీసీ వలియాబీ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారు

- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసి ఇదే జడ్పీ, అసెంబ్లీ వద్ద ఎండిపోయిన పంటలతో నిరసన వ్యక్తం చేసిన ఆనాటి రోజులను డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ నూతన సంవత్సరం నుంచి రాష్ట్రంలో ఉన్న 23 వేల పంపుసెట్లకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించి దేశంలోనే చరిత్రను సృష్టించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణం చేశారనడానికి నిదర్శనం విద్యుత్ రంగమేనని, ఇది సీఎం కేసీఆర్ పాలనకు గీటురాయన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభాసాటిగా తీసుకునేందుకు సీఎం కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 35 లక్షల రైతులకు నాలుగు విడతలుగా రూ. 16 వేల కోట్ల రుణ మాఫీ చేశారని అన్నారు. అంతేకాకుండా రైతులు అప్పుల బారిన పడకుండా పంట పెట్టుబడి కోసం ఈ ఏ డాది నుంచి ఎకరానికి రూ.8 వేలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా పంట ఉత్పత్తులను ప్రభుత్వ మే కొనుగోలు చేసేవిధంగా సీఎం కేసీఆర్ దేశంలోనే మొదటిసారిగా నిర్ణయం తీసు కున్నారన్నారు. వ్యవసాయ రంగంతోపాటు అనేక సంక్షేమ, అభివృద్ధి రంగంలో దేశమొత్తం రాష్ట్రం వైపే చూస్తోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఆటోమెటిక్ స్టార్టర్ల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడంతోపాటు విద్యుత్ వినియోగం కూడా వృథా అవుతోందని అన్నారు. ఈ విషయంలో రైతులు సమదృష్టితో ఆలోచించి వా టిని తొలగించాలని డిప్యూటీ సీఎం రైతులకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ఇళ్లను ఆనుకుని ఉన్న విద్యుత్ తీగలను వెంటనే అధికారులు సరిచేయాలని, అవసరమున్న చోటు మిడిల్‌పోల్స్‌ను వేయాలని ఆదేశించారు.

18 కోట్ల ఈజీఎస్ నిధులకు ఆమోదం

జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా మండల, జిల్లాపరిషత్ కోటా ద్వారా చేప ట్టనున్న రూ.18 కోట్ల సీసీ రోడ్డు పనులకు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించా రు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన రోడ్లను ఆర్అండ్ బీ శాఖలో విలీనం చేస్తూ తీర్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విజయగోపాల్, జనగాం జాయింట్ కలెక్టర్, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సకినాల శోభన్, వైస్‌చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ, మత్స్య శాఖ, వైద్యారోగ్యం, విద్య, ఆర్అండ్‌బీ, డీఆర్డీవో శాఖలకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అధికారులు అంకిత భావంతో పనిచేయాలి



సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలులోకి తీసుకువచ్చారు. రైతు కష్టాలు తెలిసిన రైతుగా సీఎం కేసీఆర్ రైతులకు అండగా నిలిచారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు అంకిత భావంతో పనిచేయాలి. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో వంద శాతం ఫలితాలు రాబడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవ లందించాలి. ఏమైనా సమస్యలు ఉంటే కలెక్టర్లు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలి.

- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ

కరంట్ అడిగితే కాల్చిచంపారు..



ఉమ్మడి రాష్ట్రంలో రైతులు పంటలకు కరెంట్ ఇవ్వాలని అడిగితే అప్పటి ప్రభుత్వం రైతులను కాల్చి చంపింది. తెలంగాణ రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ వారికి అండగా నిలుస్తున్నారు. టీఎస్‌ఐపాస్ స్కీం ద్వారా ఎస్సీ, ఎస్టీల కాలనీలోని ఇళ్లకు రూ.125కే మీటర్ ఇవ్వడానికి సీఎం కేసీఆర్ రూ.70 కోట్లు మంజూరు చేశారు. అధికారులు వెంటనే ప్రతి ఇంటికి మీటర్ ఇవ్వాలి. పార్టీల అతీతంగా ప్రభుత్వం ప్రజా పథకాలను గొప్పగా అమలు చేస్తోంది. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయాలి.

- సీతారాంనాయక్, మహబూబాబాద్ ఎంపీ

మన పథకాలపై ఢిల్లీలో చర్చ జరుగుతోంది



దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడున్నర ఏళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకువచ్చారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత కరెంట్ వంటి అనేక పథకాలపై ఢిల్లీ లో చర్చ జరుగుతోంది. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిపై మనవైపు చూస్తున్నాయి. నిజ్జ ఉద్యమ లక్ష్యంతో 2001లో సీఎం కేసీఆర్ ప్రారంభించిన టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది.

- పసునూరి దయాకర్, వరంగల్ ఎంపీ

మే 15లోగా రైతులకు పెట్టుబడి



రాష్ట్ర ప్రభుత్వం మే 15లోగా ఒక్కో సీజన్ పంటకు ఎకరానికి రూ.4 వేల చొప్పున రైతులకు పెట్టుబడి అందించనుంది. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడానికి అనేక సంస్కరణలు చేపట్టారు. డిప్యూటీ సీఎం శ్రీహరి ఎన్నికల మేనిఫెస్టోలో లేని క్రమంలో 24 గంటల ఉచిత కరెంట్ సాధించుకోవడమనేది చాలా గొప్ప విషయం. తెలంగాణ వస్తే కరెంట్ సమస్య ఉంటుందని, అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ వెకిలిగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు.

- బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ

సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు



ఎన్నికల మేనిఫెస్టోలో 24 గంటల విద్యుత్ కరెంట్ ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. తాను పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నాను. రైతులు కరెంట్ సమస్యతో అనేక ఇబ్బందులు పడేవారు. పంట పొలాలకు కనీసం 6 గంటలు కూడా వచ్చేది కాదు. ఇటువంటి పరిస్థితుల నుంచి సీఎం కేసీఆర్ రైతులకు ఏకంగా 24 గంటల కరెంట్ ఇవ్వడమనేది గొప్ప విషయం. కరెంట్ విషయంలో కాకుండా సాగు నీటి రంగంలో కూడా సీఎం కేసీఆర్ అత్యంత సాహసోపేత నిర్ణయం తీసుకుంటున్నారు. దేవాదుల, ఎస్సారెస్పీ, కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి వరంగల్‌లో 360 రోజులపాటు నీరందనుంది. సీఎం కేసీఆర్ తీసుకున్న కరెంట్, సాగు నీరు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో పాటు ప్రభుత్వమే రైతుల వద్ద మద్దతు ధర కల్పిస్తూ పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం సంతోషం.

- ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి ఎమ్మెల్యే

ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలి



సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దారు. 12 గంటలు ఉన్న కరెంట్‌ను 24 గంటలకు తీసుకువచ్చారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలి. వాటిపై అధికారులు శ్రద్ధ చూపాలి. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఇళ్లకు ఆనుకుని ఉన్న కరెంట్ తీగల వల్ల చాలా మంది చనిపోతున్నారు. విద్యుత్ అధికారులు వాటిని వెంటనే తొలగించాలి. పేద ఇళ్లకు రూ.125 కరెంట్ మీటర్లు బిగించాలి.

- శంకర్‌నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే

రైతులు కష్టాలు తీరాయి



దేశంలో ఎక్కడాలేనివిధంగా సీఎం కేసీఆర్ కరెంట్ ఇస్తున్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ తెలంగాణ అంధకారమవుతుందని అన్నారు. గత ప్రభుత్వాల పాలనలో రైతులు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారు. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు

పారదర్శకంగా గొర్రెల పంపిణీ



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా సాగుతోంది. ఎక్కడైనా జీవాలు అనారోగ్యం బారిన పడి చనిపోతే వెంటనే లబ్ధిదారులు ఫొటోలు తీసి ఇన్సూరెన్స్ పొందాలి. గొర్రెలు రోగాల బారిన పడకుండా పశుసంవర్ధకశాఖ వైద్యులు అందుబాటులో ఉండాలి.

- కలెక్టర్ ఆమ్రపాలి

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. గతంలో కరంట్ సరిగ్గా రాక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాల య్యేవారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి ఎంతో సాహసోపేతంగా 24 గంట ల ఉచిత కరంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు.

- కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎం వెంకన్న

- గూడెం నుంచి పార్లమెంటుకు చేరిన నినాదం
- రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు
- జాతరపై సర్వ అధికారం ఆదివాసీలదే
- దేశంలో పదికోట్ల మంది గిరిజన జనాభా
- 705 తెగల ఆత్మగౌరవం ప్రతీకలు కానున్న సమ్మక్క సారలమ్మ

31 జనవరి-03 ఫిబ్రవరి 2018



జాతీయ పండుగగా మేడారం జాతర

ములుగు, నమస్తే తెలంగాణ, జనవరి 06 : ఒకప్పుడు వన దేవతలుగా జనారణ్యాలకు దూరంగా అరణ్యంలో కొలువబడి ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా పేరొందిన సమ్మక్క-సారలమ్మ దేవతలు ఇప్పుడు విశ్వవాప్తంగా వెలుగొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా అమ్మవారి జాతరను ప్రకటించాల్సిన తరుణం ఆసన్నమైంది. ఒకప్పుడు గూడెం డిమాండ్‌గా ఉన్న మేడారం జాతరకు జాతీయ ఫెస్టివెల్ హోదా అనే అంశం ఇప్పుడు పార్లమెంట్‌కు చేరింది. ఇటీవల మహబూబాబాద్ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ పార్లమెంట్‌లో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని కోరారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. ఇటీవల రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కేంద్రం గిరిజన వ్యవహారాల మంత్రి ఓరంతోపాటు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసి జాతరకు ఆహ్వానిస్తూనే జాతీయ హోదా కల్పించాలని అందుకు కృషి చేయాలని కోరారు. దీంతో ఈ అంశం ఇప్పుడు కేంద్రం కోర్టులోకి చేరింది. రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని ప్రయత్నిస్తోంది. దీనికి తోడు మేడారం జాతరకు యూనిస్కో గుర్తింపు కోసం కూడా కేంద్రానికి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ నేపథ్యంలో జాతీయ హోదా అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దక్షిణ భారత కుంభమేళగా భావిస్తున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఎల్లలు దాటి ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. ఇప్పటికే ఆరు రాష్ట్రాల నుంచి సుమారు కోటి మంది భక్తులు ఈ జాతరకు వచ్చి తల్లుల దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత జాతర(2016) రూ.160కోట్లు ఈసారి జాతర ఏర్పాట్ల కోసం రూ.80కోట్లు కేటాయించి సౌకర్యాలు కల్పిస్తోంది. మన రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర , మధ్యప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక తదితర రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు మేడారానికి తరలివస్తారు. ఈ నేపథ్యంలోనే జాతీయ హోదా అనే అంశం దాదాపు దశాబ్ద క్రితమే తెరపైకి వచ్చింది. తెలంగాణ ఉద్యమ కాలంలో ఈ డిమాండ్ మరింత ఉధృతంగా సాగింది. 2014లో సమ్మక్క తల్లి వనం నుంచి జనంలోకి వచ్చిన రోజునే తెలంగాణ బిల్లు పార్లమెంట్ గడప తట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమానికి సమ్మక్క తల్లి జాతరకు విడదీయరాని అనుబంధం ఉంది.

రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు

ఒకప్పుడు ఆదివాసీ గిరిజన తెగల్లో ముఖ్య భాగమైన కోయ ప్రజలు తమ ఆరాధ్య దైవాలుగా సమ్మక్క సారలమ్మలను భావించి వారి సంస్కృతీసాంప్రదాయాల ప్రకారం ప్రతి యేటా జాతరను నిర్వహించేవారు. గిరిజన సంస్కృతీసాంప్రదాయల ప్రకారం మాఘశుద్ధ పౌర్ణమి రోజు సమ్మక్క పండుగ జరుపుతారు. చందావారి వంశానికిచెందిన ఆడబిడ్డగా సమ్మక్క తల్లిని కొలుస్తారు. తొలుత సమ్మక్క జాతర తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట గ్రామంలో జరిగేదని, అయితే తరాలు మారిన కొద్దీ చందా వంశస్థుల్లో భేదాభిప్రాయాలు రావడంతో సమ్మక్క జాతరను, సారలమ్మ జాతరను కలిపి మేడారంలో సిద్ధబోయిన వంశస్థులు పూజారులుగా జాతర జరిపేవారు. కోయ గిరిజన జాతిలో దేశవ్యాప్తంగా ఏడుగొట్టు(గోత్రాలు) ఉంటా యి. ఈ గొట్ల ప్రాతిపదికనే బంధుత్వ, బాంధవ్యాలు ఆదివాసులల్లో ఉంటాయి. 1 నుంచి 7వరకు గల గొట్లల్లో 3వ గొట్టుకు చెందిన సిద్ధబోయిన వంశస్థులు జాతరను నిర్వహిస్తున్నారు. మిగతా దేవుళ్లు అయిన సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజులకు వేర్వేరు గొట్లలకు చెందిన కోయ వంశస్థులు తమ దైవాలుగా కొలుస్తారు. సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజుది 5వ గొట్టుకు చెందిన పెనక వంశస్థులు తమ ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఇట్లా వివిధ కోయ వంశస్థుల ఆరాధ్య దైవాలుగా లేదా తెగ దైవాలుగా భావిస్తూ వారు మాత్రమే జరుపుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కాలక్రమేణా పెద్ద ఎత్తున జరుగుతూ వచ్చింది. భక్తుల సంఖ్య పెరుగడం, జాతర ఆదాయం కూడా పెరుగడం, అవసరాలు కూడా పెరుగడంతో 1996లో అప్పటి ఎన్‌టీఆర్ ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. రెండు దశాబ్దాల తరువాత ఈ జాతరను జాతీయ పండుగగా చేయాలనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడంపై ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ పండుగ అయితే ఏమొస్తుంది..?

మేడారం జాతరను జాతీయ పండుగగా చేస్తే ఏమొస్తుందనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. దేశంలోనే ఉత్తర, దక్షిణ భారతదేశాలలో దాదాపు 10కోట్ల మంది గిరిజన తెగల జనాభా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 705గిరిజన తెగలు ఆయా ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నట్లు చెబుతున్నారు. ఆదిమ తెగలైన గిరిజన తెగల సంస్కృతీసాంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని రాజ్యాంగం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జాతీయ పండుగగా సమ్మక్క ,సారలమ్మలను గుర్తించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో జరిగే కుంభమేళకు మాత్రమే జాతీయ హోదా కల్పించి దక్షణాది రాష్ట్రాలలో జరిగే అతిపెద్ద మహాజాతరగా పెరుగాంచిన మేడారానికి జాతీయ హోదా ఇవ్వకపోవడం వివక్ష కిందికే వస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం సైతం జాతీయ హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

సమ్మక్క తల్లి గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించడం నా అదృష్టం



సమ్మక్క సారలమ్మల జాతరకు జాతీయ హోదా కల్పించాలని పార్లమెంట్‌లో ప్రస్తావించే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం. ఒకప్పుడు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా సమ్మక్క తల్లి గద్దెల వద్ద వలంటరీగా సేవలు చేసే అదృష్టం దక్కింది. ఇప్పుడు పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం కల్పించడానికి సమ్మక్క దయతోపాటు కేసీఆర్, ప్రజలకే ఆ క్రెడిట్ దక్కుతుంది. మేడారానికి జాతీయ హోదా అంశంలో కేంద్రం సానుకూలంగానే స్పందిస్తుందని భావిస్తున్నాను. రాష్ట్రం తరపున అన్ని రకాల ఒత్తిళ్లు చేస్తున్నాం. ఇప్పటికే అసెంబ్లీ సైతం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కేంద్ర మంత్రులను సైతం కలిసాం. గిరిజన వ్యవహారాల మంత్రి ఓరంతోపాటు సాంస్కృతికశాఖమంత్రి మహేశ్‌వర్మను కూడా కలుస్తు న్నాం. సీఎం కేసీఆర్ కూడా ఈ విషయంపై మహేశ్‌వర్మతో చర్చించనున్నారు. కేంద్రం స్పందించే తీరును బ ట్టి తదుపరి కార్యాచరణ ఉంటుంది.

- ఎంపీ సీతారాంనాయక్

మెరుగైన రవాణా సేవలందించి సంస్థకు పేరుతేవాలి

తాడ్వాయి, జనవరి 06 : మేడారం సమ్మక్క-సారలమ్మల మహా జాతర సందర్భంగా అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం అందించి తెలంగాణా రోడ్డు రవాణా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆర్టీసీ ఈడీ సత్యనారాయణ సూచించారు. శనివారం మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో తెలంగాణలోని ఆర్ఎంలు, బస్ డిపోల మేనేజర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వహించే డ్రైవర్లను అనుభవం ఉన్నవారినే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. బస్సులు మధ్యలో ఆగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడంతోపాటు కండీషన్‌లో లేని బస్సులను జాతరలో వినియోగించవద్దని, ఒకవేళ ఏదైనా కారణంతో బస్సు రోడ్డుపై నిలిస్తే వెంటనే అడవిలోకి బస్సును తరలించి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చేపట్టాలని అన్నారు. గతంలో ఏ జిల్లా బస్సు ఆ జిల్లాకు మాత్రమే వెళ్లేదని, ఈసారి జాతరలో భక్తుల రద్దీని బట్టి ఏ జిల్లా బస్సైనా మరో జిల్లాకు వెళ్లేలా చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా ప్రతి జిల్లాకు ఒక బూత్‌ను ఏర్పాటు చేశామని, భక్తులు ఎక్కువ శ్రమ లేకుండానే వారి గమ్యస్థానాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. మొత్తం క్యూలైన్లలో బూత్‌లు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ రద్దీని బట్టి బస్సులు నడుపుతామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు సరిపడా క్యూలైన్లను ఏర్పాటు చేశామని, ఒక పాయింట్ వద్ద బస్సులు లేకుంటే పక్కనే ఖాళీగా ఉన్న మరో డిపోకు చెందిన బస్సుల్లో ప్రయాణికులను ఎక్కించి పంపాలని సూచించారు. జాతర సమయంలో కమ్యూనికేషన్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వైర్‌లెస్ సెట్లు అందుబాటులో ఉంటాయని, అదనంగా వైఫై సేవలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అన్ని డిపోల సిబ్బంది సహకారం అందించుకుంటూ జాతర భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎం సూర్యకిరణ్‌తోపాటు పలు జిల్లాల డీఎంలు ఉన్నారు.


మాట్లాడుతున్న ఈడి సత్యనారాయణ

అధికారులు అంకిత భావంతో పనిచేయాలి



[illegible]

- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ

కరంట్ అడిగితే కాల్చిచంపారు..



[illegible] రూ.70 కోట్లు మంజూరు చేశారు. అధికారులు వెంటనే ప్రతి ఇంటికి మీటర్ ఇవ్వాలి. పార్టీల అతీతంగా ప్రభుత్వం డ్రా పద్ధతిన గొల్లకురుమలకు గొర్రెలను అందజేస్తుంది. అక్కడక్కడ జరిగే కొన్ని అవాంతరాలను ఆధారంగా చేసుకొని ప్రతిపక్షాలు విమర్శించడం తగదు.

- సీతారాంనాయక్, మహబూబాబాద్ ఎంపీ

మన పథకాలపై ఢిల్లీలో చర్చ జరుగుతోంది



దేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడున్న రేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకువచ్చారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత కరెంట్ వంటి అనేక పథకాలపై ఢిల్లీ లో చర్చ జరుగుతోంది. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిపై మనవైపు చూస్తు న్నాయి. నీళ్లు, నిధులు లక్ష్యంతో 2001లో సీఎం కేసీఆర్ ప్రారంభించిన టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది.

- పసునూరి దయాకర్, వరంగల్ ఎంపీ

మే 15లోగా రైతులకు పెట్టుబడి



రాష్ట్ర ప్రభుత్వం మే 15లోగా ఒక్క సీజన్ పంటకు ఎకరానికి రూ.4 వేల చొప్పున నేరుగా రైతులకు అందించనుంది. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడానికి అనేక సంస్కరణలు చేపట్టారు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఎన్నికల మెనిఫెస్టో చైర్మన్‌గా ఉన్న క్రమంలో 24 గంటల ఉచిత కరంట్ సాధించుకోవడమనేది చాలా గొప్ప విషయం. తెలంగాణ వస్తే కరెంట్ సమస్య ఉంటుందని, అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ వెకిలిగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు.

- బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ

సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు



ఎన్నికల మెనిఫెస్టోలో 24 గంటల విద్యుత్ కరెంట్ ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పి న మాట నిలబెట్టుకున్నారు. తాను పదేళ్లలో ప్రతిపక్షంలో ఉన్నాను. రైతులు కరంట్ సమస్యతో అనేక ఇబ్బందులు పడేవారు. పంట పొలాలకు కనీసం 6 గంటలు కూడా వచ్చేది కాదు. ఇటువంటి పరిస్థితుల నుంచి సీఎం కేసీఆర్ రైతులకు ఏకంగా 24 గంటల కరెంట్ ఇవ్వడమనేది గొప్ప విషయం. కరంట్ విషయంలో కాకుండా సాగు నీరు రంగంలో కూడా సీఎం కేసీఆర్ అత్యంత సాహసోపేత నిర్ణయం తీసు కుంటున్నారు. దేవాదుల, ఎస్సారెస్పీ, కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి వరం గల్‌లో 360 రోజులపాటు నీరందనుంది. సీఎం కేసీఆర్ తీసుకున్న కరంట్, సాగు నీరు వంటిరంగాల నిర్ణయాలపై పార్టీలకతీతంగా హర్షించాలి. ప్రభుత్వమే రైతులకు మద్దతు ధర కల్పిస్తూ పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం సంతోషం.

- ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి ఎమ్మెల్యే

ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలి



సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దారు. 12 గంటలు ఉన్న కరంట్‌ను 24 గంటలకు తీసుకువచ్చారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొల గించుకోవాలి. వాటిపై అధికారులు శ్రద్ధ చూపాలి. మహమూబాబాద్ నియోజకవ ర్గంలో ఇళ్లకు ఆనుకుని ఉన్న కరెంట్ తీగల వల్ల చాలా మంది చనిపోతున్నారు. విద్యుత్ అధికారులు వాటిని వెంటనే తొలగించాలి. పేద ఇళ్లకు రూ.125 కరెంట్ మీటర్లు బిగించాలి.

- శంకర్‌నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే

రైతులు కష్టాలు తీరాయి



దేశంలో ఎక్కడాలేనివిధంగా సీఎం కేసీఆర్ కరంట్ ఇస్తున్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ తెలంగాణ ఇస్తే అంధకారమన్నారు. గత ప్రభుత్వాల పాలనలో రైతులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారు. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు

ఉచిత విద్యుత్ భేష్



జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

- 24గంటల కరంట్ ఇచ్చి సీఎం కేసీఆర్ చరిత్రను సృష్టించారు
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో సీఎంకు ఏకగ్రీవ ధన్యవాదాలు
- అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి
- అర్హులకే సంక్షేమ,అభివృద్ధి పథకాలు చెందాలి
- డిప్యూటీ సీఎం కడియం

కూలి పనిచేసిన..!

[illegible] లా అధికారులు చర్యలు తీసుకోవాలి. సంక్షేమ, అభివృద్ధి పథకాలు అసలైన లబ్ధిదారులు చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అధికారులు పనిచేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

సుబేదారి/రెడ్డికాలనీ, జనవరి06: సీఎం కేసీఆర్ సాహసోపేతంగా నూతన సంవ త్సరం నుంచి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంపై రాజకీయ పార్టీ లకతీతంగా జిల్లా పరిషత్ పాలకమండలి సభ్యులు హర్షధ్వానాలతో సీఎం కేసీఆర్‌కు ఏకగ్రీవంగా కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సమావేశంలో విద్యుత్, పశుసంవర్ధక, వ్యవసాయం, వైద్యఆరోగ్యం, విద్య, ఆర్‌అండ్‌బీ, డీఆర్‌డీవో, తదితర శాఖలపై చర్చించారు. ఈ సమావేశానికి వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల కలెక్టర్ ఆమ్రపాలి, మహబుబాబాద్, వరంగల్ ఎంపీలు అజ్మీరా సీతరాంనాయక్, పసునూరి దయాక ర్, పాలకుర్తి, పరకాల, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు. ముందుగా 24గంటల కరంట్ సరఫరాపై జెడ్పీ చైర్‌పర్సన్ పద్మ సీఎం కేసీఆర్ అభినందనలు చెప్పడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభ్యులు విద్యుత్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ లేక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారని, సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా లు, రాస్తారోకో చేసిన సంఘటనలు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే కరంట్ లేక తెలంగాణ అంధకారంగా మారుతుందని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సభ్యులు గుర్తుచేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో మూడున్నరేళ్ల పాలనలోనే విద్యుత్ సమస్యలు లేకుండా రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత దేశంలోనే సీఎం కేసీఆర్‌కు దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ డిప్యూటీ సీఎం కడియం శ్రీహ రి సభ్యుల ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు.

గొర్రెలను రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గొల్లకురుమలకు ఉపాధి కల్పించడానికి గొర్రె ల పంపిణీ యూనిట్‌కు రూ.1.25 లక్షలు అందజేస్తోందని డిప్యూటీ సీఎం అన్నారు. అక్కడకక్కడా రీసైక్లింగ్ చేస్తున్న ఘటనలు చోటు చేసుకున్నాయని, ఈ విషయం పశుసంవర్ధక శాఖాధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్లు రెగ్యులర్‌గా మానిటరింగ్ చేసి రీసైక్లింగ్ జరకుండా చర్యలు చేపట్టాలని సూ చించారు. ఆరోగ్యంగా ఉన్న గొర్రెలను కొనుగోలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించి జబ్బుల నివారణకు శ్రద్ధ తీసుకోవాలని డిప్యూ టీ సీఎం కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,602 చెరువులు, కుంటల్లో పదిన్నర కోట్ల చేపపిల్లలు పోశామని, వీటి ద్వారా మత్స్యకారులకు మార్చి, ఏప్రిల్‌నాటికి రూ. వెయ్యి కోట్లకుపైగా ఆదాయం రా నుందని పేర్కొన్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి చర్యలు తీసుకుందని డిప్యూటీసీఎం శ్రీహరి తెలిపారు.



పాల్గొన్న జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు

విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు

24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు, ప్రత్యే కంగా విద్యుత్ అధికారులకు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితోపాటు సభ్యులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోపాటు ఉద్యోగుల కృషి మరిచి పోలేనిదన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులకు మూడు అంశాలపై ఆదేశా లు జారీ చేశారు. గ్రామాల్లో మిడిల్‌పోల్స్ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయని, ఇంటిపైనే తీగలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా సిబ్బందిని కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందులో అనుభవం ఉన్నవారిని తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే జేఎల్‌ఎం నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట, కేశవా పూర్, నీరుకుళ్ల గ్రామాలకు కలిపి ఉన్న ఈ స్కూల్‌ను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియంగా మార్చాలన్నారు. లింగాలఘన్‌పూర్ జెడ్పీటీసీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పెంబర్తి, నెల్లుట్ల గ్రామాల్లో మాజీ మంత్రి పొన్నాల లక్ష్య య్య కోడలు వైశాలి, అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. వెంటనే వాటిపై సర్వే చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏటూరునాగారం జెడ్పీటీసీ వలియాబీ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారు

- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోసం ధర్నాలు, రాస్తారోకోలు చేసి ఇదే జడ్పీ, అసెంబ్లీ వద్ద ఎండిపోయిన పంటలతో నిరసన వ్యక్తం చేసిన ఆనాటి రోజులను డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ నూతన సంవత్సరం నుంచి రాష్ట్రంలో ఉన్న 23 వేల పంపుసెట్లకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించి దేశంలోనే చరిత్రను సృష్టించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణం చేశారనడానికి నిదర్శనం విద్యుత్ రంగమేనని, ఇది సీఎం కేసీఆర్ పాలనకు గీటురాయన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభాసాటిగా తీసుకునేందుకు సీఎం కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 35 లక్షల రైతులకు నాలుగు విడతలుగా రూ. 16 వేల కోట్ల రుణ మాఫీ చేశారని అన్నారు. అంతేకాకుండా రైతులు అప్పుల బారిన పడకుండా పంట పెట్టుబడి కోసం ఈ ఏ డాది నుంచి ఎకరానికి రూ.8 వేలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దుతు ధర ప్రకటించినా పంట ఉత్పత్తులను ప్రభుత్వ మే కొనుగోలు చేసేవిధంగా సీఎం కేసీఆర్ దేశంలోనే మొదటిసారిగా నిర్ణయం తీసు కున్నారన్నారు. వ్యవసాయ రంగంతోపాటు అనేక సంక్షేమ, అభివృద్ధి రంగంలో దేశమొత్తం రాష్ట్రం వైపే చూస్తోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఆటోమెటిక్ స్టార్టర్ల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడంతోపాటు విద్యుత్ వినియోగం కూడా వృథా అవుతోందని అన్నారు. ఈ విషయంలో రైతులు సమదృష్టితో ఆలోచించి వా టిని తొలగించాలని డిప్యూటీ సీఎం రైతులకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ఇళ్లను ఆనుకుని ఉన్న విద్యుత్ తీగలను వెంటనే అధికారులు సరిచేయాలని, అవసరమున్న చోటు మిడిల్‌పోల్స్‌ను వేయాలని ఆదేశించారు.

18 కోట్ల ఈజీఎస్ నిధులకు ఆమోదం

జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా మండల, జిల్లాపరిషత్ కోటా ద్వారా చేప ట్టనున్న రూ.18 కోట్ల సీసీ రోడ్డు పనులకు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించా రు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖకు చెందిన రోడ్లను ఆర్అండ్ బీ శాఖలో విలీనం చేస్తూ తీర్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విజయగోపాల్, జనగాం జాయింట్ కలెక్టర్, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సకినాల శోభన్, వైస్‌చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ, మత్స్య శాఖ, వైద్యారోగ్యం, విద్య, ఆర్అండ్‌బీ, డీఆర్డీవో శాఖలకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా గొర్రెల పంపిణీ



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా సాగుతోంది. ఎక్కడైనా జీవాలు అనారోగ్యం బారిన పడి చనిపోతే వెంటనే లబ్ధిదారులు ఫొటోలు తీసి ఇన్సూరెన్స్ పొందాలి. గొర్రెలు రోగాల బారిన పడకుండా పశుసంవర్ధకశాఖ వైద్యులు అందుబాటులో ఉండాలి.

- కలెక్టర్ ఆమ్రపాలి

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. గతంలో కరంట్ సరిగ్గా రాక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాల య్యేవారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి ఎంతో సాహసోపేతంగా 24 గంట ల ఉచిత కరంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు.

- కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎం వెంకన్న

- గూడెం నుంచి పార్లమెంట్‌కు చేరిన నినాదం
- రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు
- జాతరపై సర్వ అధికారం ఆదివాసీలదే
- దేశంలో పదికోట్ల మంది గిరిజన జనాభా
- 705 తెగల ఆత్మగౌరవ ప్రతీకలు కానున్న సమ్మక్క సారలమ్మ

31 జనవరి-03 ఫిబ్రవరి 2018



జాతీయ పండుగగా మేడారం జాతర

ములుగు, నమస్తే తెలంగాణ, జనవరి 06 : ఒకప్పుడు వన దేవతలుగా జనారణ్యాలకు దూరంగా అరణ్యంలో కొలువబడి ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా పేరొందిన సమ్మక్క-సారలమ్మ దేవతలు ఇప్పుడు విశ్వవాప్తంగా వెలుగొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా అమ్మవారి జాతరను ప్రకటించాల్సిన తరుణం ఆసన్నమైంది. ఒకప్పుడు గూడెం డిమాండ్‌గా ఉన్న మేడారం జాతరకు జాతీయ ఫెస్టివల్ హోదా అనే అంశం ఇప్పుడు పార్లమెంట్‌కు చేరింది. ఇటీవల మహబూబాబాద్ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ పార్లమెంట్‌లో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని కోరారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. ఇటీవల రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కేంద్రం గిరిజన వ్యవహారాల మంత్రి ఓరంతోపాటు ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడును కలిసి జాతరకు ఆహ్వానిస్తూనే జాతీయ హోదా కల్పించాలని అందుకు కృషి చేయాలని కోరారు. దీంతో ఈ అంశం ఇప్పుడు కేంద్రం కోర్టులోకి చేరింది. రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని ప్రయత్నిస్తోంది. దీనికి తోడు మేడారం జాతరకు యూనిస్కో గుర్తింపు కోసం కూడా కేంద్రానికి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ నేపథ్యంలో జాతీయ హోదా అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దక్షిణ భారత కుంభమేళగా భావిస్తున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఎల్లలు దాటి ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. ఇప్పటికే ఆరు రాష్ట్రాల నుంచి సుమారు కోటి మంది భక్తులు ఈ జాతరకు వచ్చి తల్లుల దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత జాతర(2016) రూ.160కోట్లు ఈసారి జాతర ఏర్పాట్ల కోసం రూ.80కోట్లు కేటాయించి సౌకర్యాలు కల్పిస్తోంది. మన రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర , మధ్యప్రదేశ్, జార్ఖాండ్, కర్నాటక తదితర రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు మేడారానికి తరలివస్తారు. ఈ నేపథ్యంలోనే జాతీయ హోదా అనే అంశం దాదాపు దశాబ్ద క్రితమే తెరపైకి వచ్చింది. తెలంగాణ ఉద్యమ కాలంలో ఈ డిమాండ్ మరింత ఉధృతంగా సాగింది. 2014లో సమ్మక్క తల్లి వనం నుంచి జనంలోకి వచ్చిన రోజునే తెలంగాణ బిల్లు పార్లమెంట్ గడప తట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమానికి సమ్మక్క తల్లి జాతరకు విడదీయరాని అనుబంధం ఉంది.

రెండు దశాబ్దాల క్రితమే రాష్ట్ర పండుగగా గుర్తింపు

ఒకప్పుడు ఆదివాసీ గిరిజన తెగల్లో ముఖ్య భాగమైన కోయ ప్రజలు తమ ఆరాధ్య దైవాలుగా సమ్మక్క సారలమ్మలను భావించి వారి సంస్కృతీసాంప్రదాయాల ప్రకారం ప్రతి యేటా జాతరను నిర్వహించేవారు. గిరిజన సంస్కృతీసాంప్రదాయల ప్రకారం మాఘశుద్ధ పౌర్ణమి రోజు సమ్మక్క పండుగ జరుపుతారు. చందావారి వంశానికిచెందిన ఆడబిడ్డగా సమ్మక్క తల్లిని కొలుస్తారు. తొలుత సమ్మక్క జాతర తాడ్వాయి మండలంలోని బయ్యక్కపేట గ్రామంలో జరిగేదని, అయితే తరాలు మారిన కొద్దీ చందా వంశస్థుల్లో భేదాభిప్రాయాలు రావడంతో సమ్మక్క జాతరను, సారలమ్మ జాతరను కలిపి మేడారంలో సిద్ధబోయిన వంశస్థులు పూజారులుగా జాతర జరిపేవారు. కోయ గిరిజన జాతిలో దేశవ్యాప్తంగా ఏడుగొట్లు(గోత్రాలు) ఉంటా యి. ఈ గొట్ల ప్రాతిపదికనే బంధుత్వ, బాంధవ్యాలు ఆదివాసులల్లో ఉంటాయి. 1 నుంచి 7వరకు గల గొట్లల్లో 3వ గొట్టుకు చెందిన సిద్ధబోయిన వంశస్థులు జాతరను నిర్వహిస్తున్నారు. మిగతా దేవుళ్లు అయిన సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజులకు వేర్వేరు గొట్లలకు చెందిన కోయ వంశస్థులు తమ దైవాలుగా కొలుస్తారు. సమ్మక్క భర్త అయిన పగిడిద్దరాజుది 5వ గొట్టుకు చెందిన పెనక వంశస్థులు తమ ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఇట్లా వివిధ కోయ వంశస్థుల ఆరాధ్య దైవాలుగా లేదా తెగ దైవాలుగా భావిస్తూ వారు మాత్రమే జరుపుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర కాలక్రమేణా పెద్ద ఎత్తున జరుగుతూ వచ్చింది. భక్తుల సంఖ్య పెరుగడం, జాతర ఆదాయం కూడా పెరుగడం, అవసరాలు కూడా పెరుగడంతో 1996లో అప్పటి ఎన్టీఆర్ ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. రెండు దశాబ్దాల తరువాత ఈ జాతరను జాతీయ పండుగగా చేయాలనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడంపై ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ పండుగ అయితే ఏమొస్తుంది..?

మేడారం జాతరను జాతీయ పండుగగా చేస్తే ఏమొస్తుందనే ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. దేశంలోనే ఉత్తర, దక్షిణ భారతదేశాలలో దాదాపు 10కోట్ల మంది గిరిజన తెగల జనాభా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అంతేకాకుండా దేశవ్యాప్తంగా 705గిరిజన తెగలు ఆయా ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నట్లు చెబుతున్నారు. ఆదిమ తెగలైన గిరిజన తెగల సంస్కృతీసాంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుందని రాజ్యాంగం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జాతీయ పండుగగా సమ్మక్క ,సారలమ్మలను గుర్తించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో జరిగే కుంభమేళకు మాత్రమే జాతీయ హోదా కల్పించి దక్షణాది రాష్ట్రాలలో జరిగే అతిపెద్ద మహాజాతరగా పెరుగాంచిన మేడారానికి జాతీయ హోదా ఇవ్వకపోవడం వివక్ష కిందికే వస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం సైతం జాతీయ హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

సమ్మక్క తల్లి గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించడం నా అదృష్టం



సమ్మక్క సారలమ్మల జాతరకు జాతీయ హోదా కల్పించాలని పార్లమెంట్‌లో ప్రస్తావించే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం. ఒకప్పుడు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా సమ్మక్క తల్లి గద్దెల వద్ద వలంటరీగా సేవలు చేసే అదృష్టం దక్కింది. ఇప్పుడు పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం కల్పించడానికి సమ్మక్క దయతోపాటు కేసీఆర్, ప్రజలకే ఆ క్రెడిట్ దక్కుతుంది. మేడారానికి జాతీయ హోదా అంశంలో కేంద్రం సానుకూలంగానే స్పందిస్తుందని భావిస్తున్నాను. రాష్ట్రం తరపున అన్ని రకాల ఒత్తిళ్లు చేస్తున్నాం. ఇప్పటికే అసెంబ్లీ సైతం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కేంద్ర మంత్రులను సైతం కలిసాం. గిరిజన వ్యవహారాల మంత్రి ఓరంతోపాటు సాంస్కృతికశాఖమంత్రి మహేశ్‌వర్మను కూడా కలుస్తు న్నాం. సీఎం కేసీఆర్ కూడా ఈ విషయంపై మహేశ్‌వర్మతో చర్చించనున్నారు. కేంద్రం స్పందించే తీరును బ ట్టి తదుపరి కార్యాచరణ ఉంటుంది.

- ఎంపీ సీతారాంనాయక్

మెరుగైన రవాణా సేవలందించి సంస్థకు పేరుతేవాలి

తాడ్వాయి, జనవరి 06 : మేడారం సమ్మక్క-సారలమ్మల మహా జాతర సందర్భంగా అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం అందించి తెలంగాణా రోడ్డు రవాణా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆర్టీసీ ఈడీ సత్యనారాయణ సూచించారు. శనివారం మేడారంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో తెలంగాణలోని ఆర్‌ఎంలు, బస్ డిపోల మేనేజర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వహించే డ్రైవర్లను అనుభవం ఉన్నవారినే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. బస్సులు మధ్యలో ఆగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడంతోపాటు కండీషన్‌లో లేని బస్సులను జాతరలో వినియోగించవద్దని, ఒకవేళ ఏదైనా కారణంతో బస్సు రోడ్డుపై నిలిస్తే వెంటనే అడవిలోకి బస్సును తరలించి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చేపట్టాలని అన్నారు. గతంలో ఏ జిల్లా బస్సు ఆ జిల్లాకు మాత్రమే వెళ్లేదని, ఈసారి జాతరలో భక్తుల రద్దీని బట్టి ఏ జిల్లా బస్సైనా మరో జిల్లాకు వెళ్లేలా చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులు తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడకుండా ప్రతి జిల్లాకు ఒక బూత్‌ను ఏర్పాటు చేశామని, భక్తులు ఎక్కువ శ్రమ లేకుండానే వారి గమ్యస్థానాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. మొత్తం క్యూలైన్లలో బూత్‌లు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ రద్దీని బట్టి బస్సులు నడుపుతామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు సరిపడా క్యూలైన్లను ఏర్పాటు చేశామని, ఒక పాయింట్ వద్ద బస్సులు లేకుంటే పక్కనే ఖాళీగా ఉన్న మరో డిపోకు చెందిన బస్సులో ప్రయాణికులను ఎక్కించి పంపాలని సూచించారు. జాతర సమయంలో కమ్యూనికేషన్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు వైర్‌లెస్ [illegible] సేవలు అంద[illegible] ది సహకారం [illegible] గకుండా చు[illegible] ణ్‌తోపాటు [illegible]



మాట్లాడుతున్న ఈడీ సత్యనారాయణ

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

What are the merits of road transport?

K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL
Sr. COMMERCE



Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.
5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old			
newspapers	105000		105000

Additional information:
1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
To Ground expenses and maintenance	500	To Legacies 50%	1500
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
5000X10/100		To Entrance fee 50%	5000
To Surplus		By Sports income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

- **What are the merits and demerits of road transport?**
This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	4000	By Salaries	3000
Subscriptions		By	
To	2080	Entertainment	1600
Entertainment	120	expenses	600
receipts		By General	2000
To Sale of old		expenses	1400
furniture		By Investments	600
(Book value :	3000	By Printing	600
200)		By Furniture	
To Donations		By Balance c/d	
	9800		9800

Additional information:
1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

జానారెడ్డి టీఆర్ఎస్ తరఫున ప్రచారం చేయాలి

- కాంగ్రెస్ బ్రోకర్ రాజకీయాలను ప్రజలు విశ్వసించరు
- నల్లారి, దాసోజ్‌ల మాటలతో కాంగ్రెస్ భూస్థాపితమే..
- 24గంటల కరెంట్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితం
- తెలంగాణ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లింగంపల్లి కిషన్‌రావు

నయీంనగర్, జనవరి 06 : కేసీఆర్ ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 24 గంటల కరెంట్ సరఫరా చేస్తే టీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రచారం చేస్తానని చెప్పిన జానారెడ్డి మాటకు కట్టుబడి వరంగల్‌లో టీఆర్ఎస్ తరఫున ప్రచారం చేయాలని తెలంగాణ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు సూచించారు. హన్మకొండ రాంనగర్‌లోని అగ్రో జోనల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24 గంటలు కరెంట్ సరఫరా చేస్తానన్న సీఎం కేసీఆర్ ప్రకటనపై కాంగ్రెస్, బీజేపీ అర్థరహిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆనాడు తెలంగాణ ద్రోహి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కరెంట్‌పై చెప్పిన పాఠాలకు దిమ్మ తిరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ సరఫరా చేస్తోందే, టీఆర్ఎస్‌లో టికెట్ ఆశించి పారిపోయిన దాసోజ్ శ్రవణ్ కుమార్ కాంగ్రెస్ నాయకులకు పాఠాలు చెప్పి ఆ పార్టీని భూస్థాపితం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఎద్దేవా చేశారు. కరెంట్ అడిగితే ప్రజలను పిట్టల్లా కాల్చిచంపిన సమైక్య ప్రభుత్వాల పనితీరును మర్చిపోయి 24 గంటలు కరెంట్ ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలన్నారు. 24 గంటల కరెంట్ మేమే ఇస్తున్నాం అని చెప్పుకుంటున్న బీజేపీ తెలంగాణ ఒక్కటి కాకుండా దేశమంతా ఇస్తే సంతోషిస్తామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్కడ, ఇక్కడ (తెలంగాణ)లో ధాన్యానికి సమానమైన ధరలు చెల్లించినప్పుడు మాట్లాడని పార్టీలంతా ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ అపరభగీరథుడిగా యాదాద్రి, భద్రాద్రిలో పవర్ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేసి రామగుండం, కొత్తగూడెంలో విద్యుత్ ఉత్పత్తి పెంచి రైతు బాంధవుడిగా నిలిచాడన్నారు. విత్తనాలు, ఎరువులకు ఎలాంటి లోటు రాకుండా సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూ రైతన్నల మనస్సు గెలిచిన మనస్సున్న నేత కేసీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్‌పై చౌకబారు విమర్శలు చేస్తూ, బ్రోకర్ రాజకీయాలు చేసే కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయీమొద్దీన్, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ కమురున్నిసాబేగం, పోలెపాక ఆరోగ్యం, ఆడెపు రాజమణి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సూపర్ ఫాస్ట్ రైలు రద్దు

కాజీపేట : కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా నడిచే తెలంగాణ సూపర్ ఫాస్ట్ రైలును శనివారం రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఉత్తర భారతదేశంలో కురుస్తున్న పొగమంచు కారణంగా సిగ్నల్ కనిపించకపోవడంతో న్యూఢిల్లీ-హైదరాబాద్ మధ్య నడిచే తెలంగాణ సూపర్ ఫాస్ట్ రైలును రద్దు చేసినట్లు తెలిపారు. వీటితో పాటుగా న్యూఢిల్లీ నుంచి బెంగళూర్‌కు వెళ్లే రాజధాని ఏసీ సూపర్ ఫాస్ట్ రైలు నాలుగు గంటల ఆలస్యం, గోరఖ్‌పూర్-బెంగళూర్ మధ్య నడిచే గోరఖ్‌పూర్ ఐదు గంటల ఆలస్యంగా నడిచినట్లు తెలిపారు. వీటితో పాటుగా రాష్ట్ర పరిధిలో తిరిగే పలు రైళ్లు కొద్దిపాటి ఆలస్యంతో నడిచినట్లు తెలిపారు.

మార్కెట్ కమిటీ ఉద్యోగులకు పదోన్నతులు





కాశిబుగ్గ : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ సెక్రటరీలకు గ్రేడ్-3 కార్యదర్శిగా పదోన్నతులు కల్పిస్తూ తెలంగాణ మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏనుమాముల మార్కెట్ నుంచి ఓని కుమారస్వామికి ములుగు వ్యవసాయ మార్కెట్‌కు, ఎండీ బియాబానీకి కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ గ్రేడ్-3గా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. అలాగే సాలయ్యయాదవ్‌ను నెక్కొండ మార్కెట్ నుంచి ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. ఓని కుమారస్వామి ఐదేళ్లుగా, బియాబానీ మూడేళ్లుగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మార్కెట్ కమిటీ ఉద్యోగులు, వివిధ సంఘాల కార్మికులు పదోన్నతిపై వెళ్తున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

కేఎంసీలో 'మెంటల్ హాస్పిటల్'!

- హైదరాబాద్ ఎర్రగడ్డ తర్వాత ఓరుగల్లుకు మంజూరు
- దవాఖాన ఏర్పాట్లపై కసరత్తు
- రూ.30 కోట్లతో భవనం, పరికరాల ఏర్పాటు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం
- 10న కేంద్రప్రతినిధుల బృందం రాక



పోచమ్మమైదాన్, జనవరి 06: మానసిక వ్యాధిగ్రస్తులు ఇక హైదరాబాద్ వెళ్లనవసరం లేకుండానే వరంగల్‌లో వైద్యం చేయించుకునే వెసులుబాటు రానుంది. మొండి వ్యాధిగా భావించే మానసిక వ్యాధి నివారణ కోసం ఎర్రగడ్డ కాకుండా కేఎంసీ గడ్డ మీద చికిత్స సదుపాయాలు ఏర్పడనున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయనున్న దవాఖాన తీరుతెన్నులను నేరుగా పరిశీలించడానికి ఈ నెల 10న నలుగురు సభ్యులతో కూడిన కేంద్ర ప్రతినిధుల బృందం (వైద్య నిపుణులు) నగరానికి రానున్నారు. ఈ మేరకు కేఎంసీతో పాటు ఎంజీఎంలో తగిన ఏర్పాట్లను అధికారులు చకచకా చేస్తున్నారు.

నేషనల్ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం కింద వరంగల్‌కు మానసిక వ్యాధుల దవాఖాన మంజూరైంది. వంద పడకల రోగుల కోసం రూ.30 కోట్లను మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులను భరించనున్నాయి. ఈ మేరకు కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ చంద్రశేఖర్, సైకియాట్రిస్ట్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ వై శ్రీనివాస్ గత నెల 14న ఢిల్లీకి వెళ్లారు. అక్కడ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ స్టాండింగ్ కమిటీకి మానసిక వ్యాధుల దవాఖానపై పూర్తి స్థాయిలో ప్రతిపాదనలను అందజేశారు. దీంతో సంతృప్తి చెందిన కమిటీ సభ్యులు వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న దవాఖాన పరిస్థితులను పరిశీలించడానికి ఈ నెల 10న ప్రత్యేక బృందం రానున్నట్లు తెలిపారు.

కేఎంసీలోనే అనుకూలం..

వరంగల్‌కు మంజూరైన వంద పడకల మానసిక రోగుల దవాఖానను ఎక్కడ నిర్మాణం చేపట్టాలనే ఆలోచనలో అధికారులు నిమగ్నమయ్యారు. తొలుత ఎంజీఎంలో ఏర్పాటు చేయాలని భావించినప్పటికీ కేఎంసీలో సరిపోను స్థలం ఉండడం, మరికొన్ని నెలల్లో సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున కేఎంసీలోనే ఏర్పాటు నిర్ణయానికి వచ్చారు. మానసిక రోగులకు అవసరమైన న్యూరో వైద్యులు సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులో ఉండే అవకాశం ఉన్నందున పక్కనే మూడు నుంచి నాలుగు ఎకరాల స్థలంలో దవాఖాన నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారు. రూ.20 కోట్లతో ఆధునాతన భవన నిర్మాణం, రూ.5 కోట్లతో పరికరాలు, మరో రూ.కోటితో లైబ్రరీ, మిగిలిన డబ్బులతో ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.

కేఎంసీ, ఎంజీఎంలో ఏర్పాట్లు చేస్తున్నాం..
ప్రిన్సిపాల్ డాక్టర్ వీ చంద్రశేఖర్



వరంగల్‌కు మంజూరైన మానసిక రోగుల దవాఖాన వల్ల వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపయోగం ఉంటుంది. దవాఖాన పరిస్థితులను చూసేందుకు నలుగురు సభ్యులతో కూడిన కేంద్రప్రభుత్వ ప్రతినిధులు ఈ నెల 10న జిల్లాకు రానున్నారు. వీరు కేఎంసీతో పాటు ఎంజీఎంను పరిశీలిస్తారు. ఇప్పటికే ఎంజీఎంలో 30 పడకలకు అనుకూలంగా ఉండే విధంగా ప్రత్యేకంగా మానసిక రోగుల వార్డును ఏర్పాటు చేశాము. అన్ని వసతులు కల్పించడంతో ఇన్‌పేషంట్లు అడ్మిట్ అయ్యారు. అలాగే ఫ్యాకల్టీని అందుబాటులో ఉంచుతాము. ఒక ప్రొఫెసర్, ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు కావాల్సి ఉంది. కేఎంసీలో కూడా డిపార్ట్‌మెంట్‌ను సిద్ధం చేసి, స్థలాన్ని ఎంపిక చేశాం. ప్రస్తుతం ఎంజీఎంలో ఉన్న వార్డు వల్ల నాలుగు పీజీ సీట్లు, కేఎంసీలో దవాఖాన పూర్తి అయితే మరో నాలుగు పీజీ సీట్లు మంజూరయ్యే అవకాశం ఉంది.



ప్రింటింగ్ సెక్షన్‌ను తిలకిస్తున్న విద్యార్థులు

'నమస్తే' కార్యాలయ సందర్శన

మడికొండ : మడికొండలోని 'నమస్తే తెలంగాణ' యూనిట్ కార్యాలయాన్ని స్థానిక మాస్టర్‌జీ హైస్కూల్ విద్యార్థులు సందర్శించారు. స్టడీ టూర్‌లో భాగంగా యూనిట్‌లోని టెక్నికల్, ఎడిటోరియల్, అడ్వర్టైజ్‌మెంట్, ప్రొడక్షన్, సీటీపీ తదితర విభాగాల పనితీరును బ్రాంచి మేనేజర్ పందిళ్ల అశోక్‌కుమార్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వాటిని ఆసక్తిగా తిలకించి, నోట్‌బుక్‌లో నమోదు చేసుకున్నారు. వారి వెంట ఉపాధ్యాయులు సునీల్, అన్వర్, కృష్ణ, రజిత ఉన్నారు.



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న నర్సయ్య

విద్యార్థులు జ్ఞాపకశక్తిని పెంచుకోవాలి

హన్మకొండ, నమస్తే తెలంగాణ : విద్యార్థులు నిత్యపఠనం ద్వారా జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవాలని హన్మకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య సూచించారు. పాఠశాలలో శనివారం విద్యార్థులకు క్విజ్‌పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల జనరల్, కరెంట్ ఎఫైర్స్ వంటి జనరల్ నాలెడ్జ్‌తో పాటు పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. అనంతరం క్విజ్‌పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు, చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



క్వారీలో కార్మికులతో మాట్లాడుతున్న చైర్మన్ ఆవుల గోవర్ధన్

కనీస వేతన నిబంధనలు పాటించాలి

జాతీయ వేజ్ బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్

కాజీపేట : గ్రానైట్ క్వారీ యాజమానులు కాంట్రాక్ట్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతన నిబంధనలను పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జాతీయ వేజ్‌బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ హెచ్చరించారు. కాజీపేట మండలంలోని కాజీపేట, మడికొండ, వనమాల కనపర్తి, భట్టుపల్లి తదితర ప్రాంతాల్లోని గ్రానైట్ క్వారీలను ఆయన తన బృందంతో శనివారం సందర్శించి, రికార్డులను తనిఖీ చేసి, కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యాలు చెల్లిస్తున్న జీతాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్వారీ యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్‌ను చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. క్వారీ యాజమాన్యం ఏడాది కాలంగా కార్మికుల శ్రమకు తగిన వేతనం తిరిగి వారికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేంద్ర ఉప ముఖ్య కార్మిక కమిషనర్ శ్యాం సుందర్, నార్లగిరి రామలింగం, జలగం రంజిత్, బస్సు ప్రభాకర్, తిరుపతిరెడ్డి, గౌడ సదానందం, పోలెపాక మార్టిన్, నాగపురి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM

PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM

PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM

సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM

TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM

Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM

Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM

ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM

Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM

ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM

MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45

ASIAN రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM

ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM

తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00

ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10

ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్

దేవి - జనగాం

రామకృష్ణ - షాద్‌నగర్

నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15

SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00

భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30

సెన్సేషన్ సన్‌షైన్ - భైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00

సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00

సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00

శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30

ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM

SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00

విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00

అంబ- మెహిదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక- కాప్రా
TIVOLI టివోళి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్

Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్

శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సెయింట్ అంథోని పాఠశాలలో ముగ్గుల పోటీలు

ధర్మసాగర్, జనవరి 06: మండల కేంద్రంలోని సెయింట్ అంథోని పాఠశాలలో శనివారం సంక్రాతి పండుగ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభుదాసు మాట్లాడుతూ విద్యుర్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. కార్యక్రమలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభుదాసు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల


మిషన్ భగీరథ పనుల ప్రగతిని వివరిస్తున్న పర్యవేక్షక ఇంజినీర్లు

అపర భగీరథుడు కేసీఆర్

- 'మిషన్ భగీరథ'తో ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన జలాలు
- కొద్ది రోజుల్లోనే 24 వేల గ్రామాలకు తాగునీరు
- ప్రాజెక్ట్ కోసం రెండేళ్ల లో రూ. 21 వేల కోట్ల కేటాయింపు
- రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వీ ప్రశాంత్‌రెడ్డి

మరిపెడ, నమస్తేతెలంగాణ, జనవరి 06: ప్రజా ప్రయోజనాల కోసం ఏ పనినైనా ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టువిడవని విక్రమార్కుడిలా చేసి చూపిస్తున్నారని, కే చంద్రశేఖర్‌రావు అపర భగీరథుడని రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మిషన్ భగీరథ పథకం రాష్ట్ర వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం ఎదెళ్లగుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న పాలేరు వాటర్‌గ్రిడ్ హెడ్‌వర్క్ పనులను శనివారం వారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరిపాలన యంత్రాంగం, మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజినీర్లు, వర్క్ ఏజెన్సీలతో కలిసి పరిశీలించారు. అనంతరం సీఎం పీఎస్ స్మిత సబర్వాల్ అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల, ప్రశాంత్‌రెడ్డి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి మాట్లాడారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా పల్లె, పట్టణ ప్రజలకు నదీజలాలను శుద్ధి చేసి అందించాలనే ఏకైక లక్ష్యంతో రెండేళ్ల క్రితం మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారన్నారు. రూ. 40 వేల కోట్లతో 26 నియోజకవర్గాల్లోని 24 వేల ఆవాస ప్రాంతాలకు తాగునీరు అందించేలా పనులకు రూపకల్పన చేశారన్నారు. ఇప్పుడు ఆ పనులు చివరిదశకు చేరుకున్నాయని వివరించారు. మరికొద్ది రోజుల్లోనే 24 వేల గ్రామాలకు తాగునీరు అందిస్తామన్నారు. పూర్తిగా వెనుకబడిన వాటర్ ట్రీట్‌మెంట్ హెడ్‌వర్క్‌లను పరిశీలించి అధికారులు, వర్క్ ఏజెన్సీలతో సమీక్షించామన్నారు.

30లోగా ట్రయల్ రన్

ఈ నెల 30వ తేదీలోగా ట్రయల్ రన్ నిర్వహించి, ఫిబ్రవరి చివరి కల్లా ప్రజలకు శుద్ధి చేసిన నదీజలాలను అందిస్తామని తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ పథకానికి ప్రభుత్వం రెండేళ్లలోనే సుమారు 21 వేల కోట్ల రూపాయాలు ఖర్చు చేస్తూ అధికారులు, కాంట్రాక్టర్లతో అహోరాత్రులు పని చేయిస్తున్నట్లు చెప్పారు. దీంతో ఆ పనులు చివరి అంకానికి చేరుకున్నాయని వివరించారు. ప్రజలకు నీరివ్వందే తాను వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగనని కేసీఆర్ తనకు తాను సవాల్ విసురుకుని ఆ దిశగా పనులను వేగవంతం చేశారన్నారు. ఎక్కడైతే అలసత్వం జరుగుతుందో అక్కడికి వెళ్లి అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి, లోపాలను సరిదిద్ది అధికారులు, వర్క్ ఏజెన్సీలకు దిశానిర్దేశం చేస్తున్నట్లు చెప్పారు. సమీక్షలో ఎమ్మెల్యే మదన్‌లాల్, యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితారాంచంద్రన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్, సీఈ విజయ్‌పాల్‌రెడ్డి, ఈఎన్‌సీ సురేంద్రారెడ్డి, ఖమ్మం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కవిత, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్, మహబూబాబాద్ జేసీ కే దామోదర్‌రెడ్డి, తొర్రూరు ఆర్డీవో కే కృష్ణవేణి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రామసహాయం రంగారెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు తాళ్లపెల్లి శ్రీనివాస్, గుగులోత్ వెంకన్న, మానుకోట ఏఎంసీ మాజీ చైర్మన్ ఆర్ సత్యానారాయణరెడ్డి, మెగా కంపెనీ సీజీఎం రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రెండు నెలల్లో నీటి సరఫరా జరగాలి

రెండు నెలల్లోనే పనులు పూర్తి చేసి, ట్రయల్ రన్ నిర్వహించి, ప్రజలకు నదీజలాలను అందించాలని వేముల ప్రశాంత్‌రెడ్డి పర్యవేక్షక ఇంజినీర్లు, వర్క్ ఏజెన్సీలను ఆదేశించారు. సమీక్షలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలేరు, ఎల్‌ఎండీ పరకాల, మంథని భూపాలపల్లి, గోదావరి మంగపేట, జనగామ, యాదాద్రి సెగ్మెంట్ల వాటర్ ట్రీట్‌మెంట్, ఓహెచ్‌ఎస్‌ఆర్ మొదటి దశ పనుల వివరాలను అధికారులు, వర్క్ ఏజెన్సీలను అడిగి తెలుసుకున్నారు. పాలేరు సెగ్మెంట్ కింద వరంగల్ రూరల్ జిల్లాలోని రాయపర్తి, ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం కలిపి మొత్తం 21(కొత్తగా ఏర్పడిన మండలాలను కలుపుకుని) మండలాల్లోని 1706 ఆవాస ప్రాం తాలు, రెండు పట్టణాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉండగా, జనవరి 15వ తేదీలోగా 614 ఆవాస ప్రాంతాలు, 20వ తేదీ వరకు 396, 31లోగా 700 ఆవాస ప్రాంతాలకు తాగునీరు అందేలా ట్రయల్ రన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు, వర్క్ ఏజెన్సీలు వివరించారు. పనుల ఆలస్యంపై అధికారులను మందలించారు. మొదటి విడత గ్రామాలకు ఇంట్రా విలేజ్ పైపులైన్ల పనులు పూర్తి చేశామని పర్యవేక్షక ఇంజినీర్లు చెప్పారు. రెండు, మూడో విడత పనులను ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని ప్రశాంత్‌రెడ్డి కోరారు. సంబంధిత ఎస్‌ఈ రాములు పనుల పురోగతిని వివరించారు. ఈ నెల చివరికల్లా మొత్తం పనులు పూర్తి చేసి, ట్రయల్ రన్ చేస్తామన్నారు. ఎల్‌ఎండీ పరకాల సెగ్మెంట్ పరిధిలోని హెడ్‌వర్క్ పనులు పూర్తయ్యాయని, ఆ సెగ్మెంట్ పర్యవేక్షణ జరుపుతున్న ఇంజినీర్లు వివరించారు. జీఎల్‌బీఆర్, ఓహెచ్‌బీఆర్ ట్యాంకు నిర్మాణ పనులు పూర్తి దశకు చేరుకున్నట్లు స్పష్టం చేశారు. ఎలక్ట్రికల్, మెకానికల్ పనులు పూర్తి కావొచ్చాయన్నారు. రా వాటర్ ట్రయల్ రన్ పూర్తి చేశామన్నారు. వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల పనులు జరుగుతున్నాయని చెప్పారు. 74 కిలో మీటర్ల మెయిన్ పైపులైన్ల పనులకు 56 కి.మీ. పూర్తి చేశామని, ఇంకా 14 కి.మీ. పైపులైన్ ఆగిపోయినట్లు వివరించారు.

చేతకాకపోతే తప్పుకోండి..

ఈ విషయాన్ని ఇప్పటికీ అనేక సమీక్షల్లో చెప్పారని, ఇంకా ఎన్ని రోజులు ఇలా చేస్తారని స్మిత సబర్వాల్, వేముల ప్రశాంత్‌రెడ్డి ఇంజినీర్లు, వర్క్ ఏజెన్సీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను తప్పుదోవ పట్టించొద్దని, చేత కాకపోతే చెప్పండి.. ప్రత్యామ్నాయం చూసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటి వరకు పూర్తి చేస్తారో వర్క్ ఏజెన్సీతో మాట్లాడి లిఖిత పూర్వకంగా హామీ తీసుకోవాలని పర్యవేక్షక ఇంజినీర్లను ఆదేశించారు. మంథిని-భూపాలపల్లి, గోదావరి-మంగపేట, జనగామ, యాదాద్రి పనుల ప్రగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లా పనులు ఆలస్యమవుతున్నాయని చురకలు వేశారు. అనంతరం ఈఎన్‌సీ సురేంద్రారెడ్డి మాట్లాడుతూ అధికారులు, వర్క్ ఏజెన్సీలను సమన్వయ పరుస్తూ ఫిబ్రవరిలోగా ఈ సెగ్మెంట్ల పనులను పూర్తి చేసి, ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు.


ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌తో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న నాయీబ్రాహ్మణులు


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కుడా చైర్మన్, వికలాంగుల చైర్మన్


ప్రచారం చేస్తున్న టీఆర్‌ఎస్వీ నాయకులు

ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతు

- సరితకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- అన్ని వర్గాలు ఏకగ్రీవ తీర్మానాలు చేసి మద్దతు ఇస్తున్నాయి
- ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

నయీంనగర్, జనవరి 06 : ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి డిపాజిట్ దక్కదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 44వ డివిజన్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా 5వ బూత్ ఇన్‌చార్జి తాడిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ నాయకులు విజయం తమదేనని కలలు కంటున్నారని, కానీ టీఆర్‌ఎస్ విజయం ఎప్పుడో ఖాయమైందన్నారు. ప్రచారంలో ఇంటింటికి తిరుగుతుంటే టీఆర్‌ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సరితకు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు. సరితను కార్పొరేటర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవాల్సిన సమయంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మొండి వైఖరి వల్ల ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. రూ.3 కోట్ల 20 లక్షలతో డివిజన్‌లో అభివృద్ధి పనులు చేశామని ఆ పనులే సరితను గెలిపిస్తాయన్నారు. రాష్ట్రంలో, నియోజరవర్గంలో టీఆర్‌ఎస్‌అధికారంలో ఉన్నందునా ఆ పార్టీ అభ్యర్థికే ఓటు వేస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నాయీబ్రహ్మణులు సరితకు మద్దతు పలుకుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రచారంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నాగుర్ల వెంకన్న, కార్పొరేటర్లు బోయినపల్లి రంజిత్‌రావు, వీరగంటి రవీందర్, బోడ డిన్నా, మిర్యాలకార్ దేవేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కపిలవాయి రాంబాబు, దాస్యం అభినవ్ భాస్కర్, టీఆర్‌ఎస్ నాయకులు నలుబొల సతీష్, రాచమల్ల రవీందర్, శాతిరి భిక్షపతి, ఎంజాల మల్లేశం, వీరగంటి సతీష్, రమేశ్, కర్ణాకర్‌రెడ్డి, ఉడుతల సారంగపాణి, చీకటి ఆనంద్, బొనగాని యాదగిరి, షఫి, రుహీమున్నిసాబేగం, తుమ్మల శోభరాణి, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్వీ ఇంటింటి ప్రచారం..

కేయూ టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి డివిజన్‌లో వివిధ బూత్‌లకు వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అనే విషయంపై తెలుసుకుంటున్నారు. సరితను గెలిపించినట్లయితే డివిజన్ మరింత అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సైదిరెడ్డి, డాక్టర్ కొంరన్న, డాక్టర్ చిర్ర రాజు, బైరపాక ప్రశాంత్, జెట్టి రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సగర సంఘం మద్దతు..

కార్పొరేటర్ అభ్యర్థి సరితకు మద్దతు తెలుపుతూ రాష్ట్ర సగర సంఘం కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డికి లేఖను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ మాట్లాడుతూ దాదాపుగా డివిజన్‌లో సగం ఓట్లు సగరులకు ఉన్నాయని వారంతా సరితకు మద్దతుగా నిలవాలన్నారు. ప్రధాన కార్యదర్శి విజేంద్రసాగర్ మాట్లాడుతూ సగరులపై ప్రేమతో వరంగల్‌లో మూడు టికెట్‌లు కేటాయించారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుం గా సగరులంతా ఏకమై సరితను గెలిపించుకోవాలన్నారు. వినయ్‌భాస్కర్‌తో కలిసి డివిజన్‌లో ప్రచారం చేశారు. ఈ సమావేశంలో సగర సంఘం ట్రెజరర్ నాగవెల్లి నరేందర్, స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ కట్ట రాఘవేందర్, వేణుగోపాల్, ఉదయ్‌సాగర్, నారాయణ సాగర్, కానుగంటి రవీందర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



రోదిస్తున్న బంధువులు, గ్రామస్తులు

విద్యార్థిని అనుమానాస్పద మృతి

కమలాపూర్: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పిల్లల కావేరి (16) అనే పదో తరగతి విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందినట్లు పోలీసులు శనివారం తెలిపారు. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. పిల్లల కరుణాకర్ తన భార్య శ్రీదేవి ఏడేళ్ల క్రితం చనిపోవడంతో హారికను రెండో పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్యకు ఇద్దరు కూతుళ్లు కావేరి, దీపిక ఉన్నారు. మొదటి భార్య పెద్ద కూతురు కావేరికి, రెండో భార్య హారిక మధ్య తరుచూ గొడవలు జరిగేవి. పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు కూడా జరిగాయి. కరుణాకర్ అయ్యప్ప మాల విరమణ కోసం కేరళకు వెళ్లాడు. దీంతో ఇంటివద్ద కుమార్తెలు కావేరి, దీపిక, రెండో భార్య హారిక ఉన్నారు. శుక్రవారం రాత్రి ఇంట్లో ఏం జరిగిందో తెలియదు కానీ తెల్లవారే సరికి కావేరి మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎస్సై నాగబాబు, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్, కాజీపేట ఏసీపీ సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కావేరి మెడపై నల్లని మరకలు ఉండటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతురాలి అమ్మమ్మ భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ధర్మసాగర్, జనవరి 06: దేవునూర్ గ్రామ శివారు మూలమలుపు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఎస్సై కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. దేవునూర్ గ్రామానికి చెందిన బావండ్లబోయిన చంద్రమోహన్, జంగ బుజ్జమ్మ, దేవకారి లక్ష్మి (51) శనివారం ఉదయం వ్యవసాయ కూలీపని కోసం ఆటోలో వెళ్తున్నారు. దేవునూర్ శివారు మూలమలుపు వద్దకు చేరుకోగానే సోమదేవరపల్లె నుంచి దేవునూర్ గ్రామానికి వస్తున్న ట్రాలీఆటో ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 సాయంతో ఎంజీఎం తరలించారు. ఈ క్రమంలో దేవకారి లక్ష్మి ఎంజీఎంకు వెళ్లకముందే మృతిచెందింది. మరో ఇద్దరికి మాత్రం ఎంజీఎంలో చికిత్స అందజేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



పామును పట్టుకున్న యువకుడు

పశువైద్యశాలలో పాము కలకలం

కలిమాబాద్, జనవరి 06: రంగశాయిపేటలోని పశువైద్యశాలలో శనివారం పాము కలకలం రేపింది. పామును చూసిన ఉద్యోగులు చాలా సేపు వరకు బయటనే ఉండిపోయారు. చివరకు స్థానికుల సాయంతో పామును పట్టుకున్నారు. దవాఖాన చుట్టూ చెట్లు ఉండటంతోపాటు, కిటికీలు, దర్వాజలు పూర్తిగా ధ్వంసమవ్వడంతో పాములు వస్తున్నాయని వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని సిబ్బంది కోరారు.

దూదేకులను బీసీ 'ఈ'లో చేర్చాలి

కమలాపూర్ : దూదేకుల కులస్తులను బీసీ 'బీ' నుంచి బీసీ 'ఈ' లోకి చేర్చాలని ముస్లిం నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ సత్యనారాయణ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ దూదేకులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆరోపించారు.

ఐనవోలు జాతరకు భారీ బందోబస్తు

- 550 మంది పోలీసు సిబ్బందితో భద్రత
- 100 సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- 11 చెక్‌పోస్టులు, 5 పార్కింగ్ పాయింట్లు
- ఈస్ట్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు

ఐనవోలు జనవరి 06 : ఐనవోలు మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఈస్ట్‌జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. సీపీ సుధీర్‌బాబు నేతృత్వంలో 550 మంది పోలీసు సిబ్బంది భద్రత నిర్వహించనున్నారని వెల్లడించారు. ఆలయ సమీపంలోని వాడ్లవారి కుంటలో నీరు నిల్వ ఉన్నందున కుంట చుట్టూ గేట్లను ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఐనవోలు జాతర బందోబస్తు ఏర్పాటు కేంద్రాలను శనివారం మామునూర్ ఏసీపీ శోభన్ కుమార్, పర్వతగిరి సీఐ శ్రీధర్‌రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు బందోబస్తులో భాగంగా 100 కు పైగా సీసీ కెమెరాలను ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. ఆదేవిధంగా 11 చెక్‌పోస్టులు, 05 వాహనాల పార్కింగ్‌లు, 05 మొబైల్ పెట్రోలింగ్ టీంలు, 05 ఫుట్ పెట్రోలింగ్ టీంలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు అశోక్‌కుమార్, సంగెం దీపక్ పాల్గొన్నారు.



వాడ్లవారి కుంటను పరిశీలిస్తున్న డీసీపీ, ఏసీపీ, సీఐ

నేరస్తులపై సర్వే నిర్వహించాలి

నేర నియంత్రణలో భాగంగా నేరస్తుల పూర్తి సర్వేను నిర్వహించాలని ఈస్ట్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మామునూర్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శోభన్‌కుమార్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ శ్రీధర్‌రావు, మామునూర్ సీఐ శ్రీనివాస్ , గీసుకొండ సంజీవరావు, ఎస్సైలు, రైటర్లు పాల్గొన్నారు.

ఉత్కంఠగా ఎస్సార్ చాంపియన్స్ ట్రోఫీ

- క్వార్టర్ ఫైనల్‌కు ఎనిమిది జట్లు
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ క్రీడాకారులకు ప్రశంస

హసన్‌పర్తి, జనవరి 06: మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న దక్షిణ భారతదేశ 16వ ఎస్సార్ చాంపియన్స్ ట్రోఫీ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠగా సాగుతోంది. శనివారం 18 జట్ల మధ్య 9 మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ మ్యాచ్‌ల్లో అత్యంత ప్రతిభ కనబర్చి విజేతలైన 8 జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నట్లు టోర్నమెంట్ కో-ఆర్డినేటర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సుమతిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై రాజశ్రీ రెడ్డి చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన జట్లు

సీవీఆర్‌సీఈ హైదరాబాద్, శ్రీనిధి ఐటీఎస్, ఘట్‌కేసర్, ఎస్ఆర్ఎంయూ చెన్నై, కిట్స్ వరంగల్, తిరుమల ఇంజినీరింగ్ కళాశాల, నిట్ వరంగల్, గీతాంజలి సెట్ హైదరాబాద్, ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల, ఎస్ఎంవీఐటీ పాండిచ్చేరి జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఈ మ్యాచ్‌ల్లో రవి, శివ, శశిధరన్ అరవింద్, అక్షయ్, రాయల్‌గౌతం, నిఖిల్, పవన్, ప్రసన్న క్రీడాకారులు మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డులు అందుకున్నారు.

నేడు తలపడనున్న జట్లు

ఆదివారం ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో జరిగే క్వార్టర్స్ ఫైనల్స్‌లో 8టీంలు తలపడనున్నాయి. మొదటి మ్యాచ్ ఎస్ఎంవీఐటీ పాండిచ్చేరి, నిట్ వరంగల్ జట్లతో ప్రారంభంకాగా, రెండో మ్యాచ్ ఎస్సార్ఎంయూ చెన్నై, మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల హైదరాబాద్ జట్ల మధ్య, మూడో మ్యాచ్ సీబీఐటీ హైదరాబాద్, శ్రీనిధి ఐటీఎస్ ఘట్‌కేసర్, నాల్గో మ్యాచ్ ఎస్సార్ఈసీ వరంగ ల్, తిరుమల ఇంజనీరింగ్ కళాశాల హైదరాబాద్ జట్ల మధ్య జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.



మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ను అందజేస్తున్న సుమతిరెడ్డి

క్యాలెండర్ల ఆవిష్కరణ

హసన్‌పర్తి: గ్రేటర్ 58వ డివిజన్ జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు రూపొందించిన విద్యార్థుల వ్యక్తిగత క్యాలెండర్‌ను కలెక్టర్ ఆమ్రపాలి కాట ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చరణ్‌సింగ్, వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు, పీపీసీఎస్ చైర్మన్ గండు అశోక్‌యాదవ్, వీఈడీసీ దోమ కుమార్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేరుగు రాజేష్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆమ్రపాలి

టీపీయూఎస్ ఆధ్వర్యంలో..

ధర్మసాగర్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) నూతన సంవత్సర 2018 క్యాలెండర్‌ను శనివారం తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ నాగేశ్వర్‌రావు వాల్ క్యాలెండర్‌ను, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో సాయిబాబు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

టీటీఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

కమలాపూర్: మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం వద్ద డెమొక్రటిక్ టీచర్స్ ఫె డరేషన్ పోస్టర్‌ను ఎంపీపీ లక్ష్మణ్‌రావు అవిష్కరించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో..

ఎల్కతుర్తి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని సూరారం, దండేపల్లి, వీరనారాయణపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ రీజనల్ ఆఫీసర్ కమరున్నిషాబేగం ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్లను చిన్నారుల తల్లులకు అందించారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : ఆర్థికంగా బాగుంటుంది. రావలసిన బకాయిలు వసూలవుతాయి. వివాదాల్లో కానీ, కోర్టు కేసుల్లో కానీ విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అభివృద్ధి సాధిస్తారు. అలాగే స్నేహితుల నుంచి అనుకోని సాయం అందుతుంది. లోన్ కోసం లేదా ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ రోజు అనుకూల ఫలితం ఉంటుంది. ఆరోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయి.



వృషభం : మీరు ఇష్టపడిన వారికి మీ ప్రేమను వ్యక్తం చేయటానికి, స్నేహితులతో ఉన్న వివాదాలను తొలగించుకోవటానికి అనుకూల దినం. అలాగే మిత్రుల నుంచి సహాయం ఆశిస్తున్నవారికి వారు అనుకున్న సాయం అందుతుంది. మీ పిల్లలకు సంబంధించి ఉన్నత విద్యావకాశాలు మెరుగవుతాయి.




మిథునం : ఈ రోజు పని మీద ఎక్కువగా ధ్యాస ఉండదు. ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలి, కుటుంబ సభ్యులతో గడపాలి అనే ఆలోచన అధికంగా ఉంటుంది. విద్యా సంబంధ వ్యవహారాలకు, భూ, గృహ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. భూమి లేదా వాహనం కొనుగోలు చేయదలచిన వారు ఈ రోజు తీసుకోవచ్చు.



కర్కాటకం : ఈ రోజు వ్యాపార వ్యవహారాలకు, ముఖ్యమైన ఒప్పందాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణం చేసే అవకాశం ఉంది. అలాగే విదేశం నుంచి ఒక ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. కొత్త పరిచయాలు, స్నేహాలు ఏర్పడతాయి. మీ భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవడం మంచిది. ఉద్యోగంలో మార్పుకానీ, ట్రాన్స్‌ఫర్ కానీ ఉంటుంది.



సింహం : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా కాకపోయే సరికి కొంత నిరాశకు లోనవుతారు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. లేనిచో అవమానాల పాలవుతారు. ఇంటికి సంబంధించి ఏదైనా వస్తువు కొనడం కానీ, బాగు చేయించడం కానీ చేస్తారు.



కన్య : ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. మానసికంగా ఉత్సాహంగా గడుపుతారు. మంచి ఆహారం తీసుకోవడం కానీ, నూతన వస్త్రాలు కొనుగోలు చేయడం కానీ చేస్తారు. కొన్ని విషయాల్లో అత్యుత్సాహానికి పోకుండా ఉండటం మంచిది. మీ జీవిత భాగస్వామి నుంచి అనుకోని సహాయం లభిస్తుంది.



తుల : కొంత బద్ధకంగా ఉంటుంది. చిన్న పనికి అయినా ఇతరులపై ఆధారపడటం కానీ, ఇతరుల సాయం తీసుకోవటం కానీ చేస్తారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఉద్యోగంలో అనుకోని సమస్య కారణంగా ఆందోళనకు గురవుతారు. అలాగే మిత్రులతో అభిప్రాయ భేదాలు ఏర్పడే అవకాశముంటుంది.




వృశ్చికం : ఈ రోజు ఆర్థిక లావాదేవీలకు, పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. గతంలో పెట్టిన పెట్టుబడులకు మంచి లాభాలు గడిస్తారు. మీ సంతానం కారణంగా ఆనందం పొందుతారు. స్నేహితులతో ఎక్కువ సమయం గడుపుతారు అలాగే కొత్త స్నేహాలు, పరిచయాలు ఏర్పడతాయి.




ధనుస్సు : ఈ రోజు మీరు చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న పనులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో అనుకూల మార్పు ఉంటుంది. మీ పనికి గుర్తింపు లభిస్తుంది. మీ పై అధికారులనుంచి అనుకోని బహుమతి అందుకుంటారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. మీ సంతానం కారణంగా మీరు ఆనందం పొందుతారు.



మకరం : ఈ రోజు మీరు రోజువారీ కార్యక్రమాల నుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఒకే రకమైన జీవన విధానంలో కొంత మార్పు సాధించాలన్న ఆలోచన కలిగి ఉంటారు. అనుకోని ప్రయాణం కానీ, కొత్త వ్యక్తులను కలుసుకోవడం కానీ జరుగుతుంది. మానసికంగా ఏదో తెలియని అలజడిని, వెలితిని కలిగి ఉంటారు.



కుంభం : ఈ రోజు మానసికంగా కొంత అశాంతితో ఉంటారు. అనుకోని అవమానం కానీ, భయం కానీ ఎదురవుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవటానికి అనువైన రోజు కాదు. కుటుంబ సభ్యుల అనారోగ్యం కూడా మీ ఆందోళనకు కారణం అవొచ్చు. ఖర్చుల విషయంలో జాగ్రత్త అవసరం.



మీనం : ఈ రోజు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. మీ కుటుంబ సభ్యులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. వివాదాల్లో, పోటీల్లో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆరోగ్యం బాగుపడుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి



అవార్డులు, ప్రశంసాపత్రాలతో త్రిషిక

నాట్యమయూరి త్రిషిక

- అంతర్జాతీయస్థాయిలో ప్రశంసలు
- బంగారు పతకాలతో ప్రోత్సాహకాలు
- 250కిపైగా నృత్య ప్రదర్శనలు

రెడ్డికాలనీ, జనవరి 06 : భారతీయ సంస్కృతి సాంప్రదాయలకు ప్రపంచ స్థాయిలో గొప్ప గుర్తింపు ఉంది. కూచిపూడి, భరతనాట్యం వంటి కళారుపాలకు ఖండాంతరాల్లో ఇప్పటికీ ఆదరణ లభిస్తోంది. ఎంతో మంది కళాకారులను ప్రపంచానికి అందించిన ఘనత వరంగల్ సొంతం. ఎందరో కళాకారులు ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందారు. వారిలో హన్మకొండ సుధానగర్‌కు చెందిన శ్రీరామోజు కృష్ణమాచారి-లావణ్య దంపతుల కూతురు త్రిషిక ఒకరు.

గొప్ప కళాకారిణిగా రాణిస్తా..

– శ్రీరామోజు త్రిషిక



చిన్న తనం నుంచే నాట్యం అంటే నాకెంతో ఇష్టం. ఇంట్లో టీవీ చూస్తూ డ్యాన్స్ చేసేదాన్ని. అదీ ఎక్కువగా క్లాసికల్ డ్యాన్స్. నృత్యం చేస్తుంటే మా నాన్న కూడా చాలా సంతోషపడేవాడు. నాన్న ప్రోత్సాహంతోనే సంగీత కళా నిలయంలో చేరా. కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు నేర్చుకున్న. పాఠశాలలో నృత్య ప్రదర్శనలిచ్చి ఎన్నో బహుమతులు గెలుచుకున్న. మా గురువు వివిధ పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించారు. వారి తోడ్పాటుతోనే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించా.

కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాల్లో రాణిస్తూ నాట్యమయూరిగా వెలుగొందుతోంది. కుమార్‌పల్లిలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న త్రిషిక తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల తోడ్పాటుతో శ్రీకృష్ణ సంగీత నృత్య కళా నిలయంలో చేరింది. కొంపెల్లి భ్రమరాంబ శిష్యరికంలో భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాల్లో శిక్షణ పొంది ఎన్నో వేదికలపై ప్రదర్శనలిచ్చింది. తన నాట్య కౌశలంతోఅందరి ప్రశంసలను పొందడమేగాక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులను కైవసం చేసుకోవడం విశే షం. నాట్యంపై మక్కువతో తల్లిదండ్రులు త్రిషికను ప్రోత్సహిస్తూ సుశిక్షుతులైన గురువు వద్ద నాట్య శిక్షణ ఇప్పిస్తున్నారు. ఐదేళ్ల ప్రాయంలోనే 250కు పైగా ప్రదర్శనలిచ్చింది.

అంతర్జాతీయస్థాయిలో బంగారు పతకాలు

జాతీయ, అంతర్జాతీయస్థాయిలో త్రిషిక రెండు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. జాతీయస్థాయిలో మరో సిల్వర్ మెడల్ సాధించి పలువురి ప్రశంసలు పొందింది. ఇటీవల అఖిల భారతీయ సంస్కృతిక సంఘ్ ఆధ్వర్యంలో శ్రీలంక దేశం కొలంబొలో నిర్వహించిన నృత్య పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించింది. మహారాష్ట్ర సోలాపూర్‌లో యూత్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెకండ్ స్టూడెంట్స్ ఒలింపిక్ నేషనల్ గేమ్స్‌లో పాల్గొని బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.

స్పీకర్ మధుసూదనాచారి ఆర్థిక సాయం

గత సంవత్సరం 22న శ్రీలంకలో ఏబీబీఎస్ గ్లోబల్ ఆధ్వర్యంలో నిర్వహించే కల్చరల్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్తున్న త్రిషికకు స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆర్థిక సాయాన్ని అందజేశారు. రూ.30 వేలు అందజేసి నాట్యంలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. ఆ నృత్యపోటీల్లో పాల్గొన్న త్రిషిక గోల్డ్‌మెడల్ సాధించింది. బంగారు, సిల్వర్ పథకాలు సాధించి అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రశంసలను పొందుతోంది.

ప్రశంసలు.. అవార్డులు

- మహారాష్ట్ర యూత్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెకండ్ స్టూడెంట్స్ ఒలింపిక్ నేషనల్ గేమ్స్‌లో బంగారు, సిల్వర్ మెడల్స్.
- గత డిసెంబర్ శ్రీలంకలో ఏబీబీఎస్ గ్లోబల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్చరల్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ కైవసం.
- ఏపీ చిలకలూరిపేటలో ఆలిండియా డ్యాన్ కాంపీటీషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 32వ మ్యూజిక్/డ్యాన్స్ పోటీల్లో నాట్యమయూరి అవార్డు.
- విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మర్కజీ స్కూల్ సృజనోత్సవాలు పోటీల్లో మొదటి బహుమతిని సొంతం చేసుకుంది.
- ఆలిండియా లెవల్ కాంపిటీషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రాద్రి బాలోత్సవంలో బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను నెలకొల్పింది.
- ఏలూరులో అభినయ నృత్యభారతి, నెల్లూరులో సంస్కృత తరంగాలు అవార్డు.
- గుంటూరు సంక్రాంతి సంస్కృతిక సంబురాల్లో సాయి నాటరాజ నృత్యకళా అవార్డు, కాకినాడలో ఎస్ఆర్ అవార్డు.
- ఢిల్లీ ది వరల్డ్ కల్చరల్ ఫెస్టివల్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ అవార్డు.
- శివచరణ కూచిపుడి కళానిలయం నిర్వహించిన పోటీల్లో మయూర నర్తకి పురస్కారం.
- ఆదిలాబాద్ రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీల్లో నృత్యశ్రీ అవార్డు.
- పూనె అఖిల భారతీయ సంస్కృతి సంఘ్ నిర్వహించిన పోటీల్లో ఆలిండియా మల్టీ కంటెస్ట్ అవార్డు.
- భద్రాచలంలో నిర్వహిచిన పోటీల్లో వరల్డ్ రికార్డు.
- హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన భారతీయ వరల్డ్ రికార్డ్స్ పోటీల్లో ఏబీసీ ఫౌండేషన్ రికార్డు సాధించింది.
- శివశక్తి నాట్యకళా రత్నం నిర్వహించిన పోటీలో నాట్యకళా వైభవం అవార్డు.
- హైదరాబాద్‌లో 7వ ఆలిండియా డ్యాన్స్ కాంపిటీషన్స్‌లో నృత్యాంజలి అవార్డు.
- రవీంద్రభారతిలో అఖిలభారత కూచిపుడి నృత్య కళామండలి నిర్వహించిన పోటీలో వరల్డ్ రికార్డు.
- తిరుపతి వే ఫౌండేషన్ నృత్యపోటీలో నేషనల్ అవార్డు సాధించింది.



స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారులు

శ్వేతార్కలో వైభవంగా

ద్వాదశా వర్ణాభిషేకం

కాజీపేట, జనవరి 06: కాజీపేట పట్టణంలోని శ్వేతార్కమూల గణపతి దేవాలయంలో శుక్రవారం అర్ధరాత్రి వరకు ద్వాదశా వర్ణాభిషేకాన్ని వైభవంగా నిర్వహించినట్లు దేవాలయ వైదిక నిర్వాహకుడు అయినవోలు సాయి కృష్ణ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు. దేవాలయంలో పుష్యమాసంలో సంకటహార చతుర్థిని పురష్కరించుకుని భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఆలయ పురోహితుడు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో శ్వేతార్కుడికి గణపతి మేధా సూక్తంతో గో-క్షీరాభిషేకం, మూల మంత్రంతో సహస్రమోధక హోమం, రాత్రి స్వామికి 12 వర్ణాలతో ద్వాదశా వర్ణభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక పూజలకు పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చినట్లు చెప్పారు.



హాజరైన భక్తులు